సరస్వతీ గ్రంథమండలి

225

మునిమాణిక్యం నాటికలు

(1 జయమ్మ కాపరం. 2 ఎలోప్ మెంటు.)

శ్రీ మునిమాణిక్యం నరసింహారావు
బి. ఏ., యల్. టి.

12 అణాలు

పబ్లిషర్సు: అద్దేపల్లి అండ్ కో
సరస్వతీ పవర్ ప్రెస్
రాజమహేంద్రవరము

ప్రకాశకుల కృతజ్ఞత

విఖ్యాతకథానికారచయిత శ్రీ మునిమాణిక్యం నరసింహారావుగారు, తాము రచించియున్న 1. నేనూ మా కాంతం, 2. కాంతం కైఫీయతు, 3. మునిమాణిక్యం కథలు, 4. మునిమాణిక్యం నాటికలు, 5. కాంతం కాపరం, 6. ఉపాధ్యాయుడు, 7. మేరీ కహానీ, 8. తిరుమాళిగ అనే గ్రంథము లెనిమిదిన్నీ, మా ప్రకటనశాఖ యెడల తమకుగల ఆదరాభిమానములతో, అయిదు సంవత్సరములవరకును మేము మాత్రమే ప్రకటించుకొనే హక్కు మాకు దయచేసియున్నారు. ఇందుకు, వారికి మే మెంతేయు కృతజ్ఞులము. ఆవన్నియు వెన్వెంటనే మేము ప్రకటింపబూనుకొన్నాము.

దొరబాబు అనే పుస్తకములో ఉన్న మూడుకథలు [illegible] 1-8 పుస్తకాలలో చేరిపోయినవి.

మరిన్నీ, ఇదివరకే వారు సర్వాధికారములతోడను మాకు దయచేసియుండిన "కాంతం కథలు" అనే గ్రంథమును, ఇప్పుడిప్పుడే మేము రెండవ కూర్పు ప్రకటించి ఆంధ్రమహాజనులకు నివాళించుకొనియున్నాము.

రాజమండ్రి
28 జనవరి 1947

ప్రొప్రయిటరు
సరస్వతీ పవర్ ప్రెస్

Saraswathi Power Press, Rajahmundry
Printed and published by
A. Lakshmanaswamy Naidu
For Addepally & Co, Educational Publishers
1st Edition 1947 No. 4230/1947

జయమ్మకాపురం

ప్రథమాంకం — ప్రథమరంగం

(జయమ్మ పుట్టినిల్లు పెద్దబజారులో ఇల్లు ఇంటికి ముందున్న పోర్టుకోలో, అక్క–చెల్లెండ్రు, మీన జయానూ వాళ్ళతల్లి శాంతమ్మానూ కూర్చుని మాట్లాడుకుంటూ వుంటారు)

జయ — అమ్మా. ఏదైనా మంచి పాట పాడవే.

శాంతమ్మ — నాకేం పాటలొచ్చే పిచ్చితల్లీ చిన్నప్పుడు నేర్చుకొన్నవి ఏమైనా వచ్చినా, అవన్నీ పాతపాటలు. ! పాతపాటలు నచ్చుతాయమ్మా మీకూ ?

జయ — నచ్చకేమి ! అవే బాగుంటయి నిజానికి!

మీన — ఆ నచ్చుతై ! నచ్చకేం నీకన్నీ నచ్చుతై. పాతచింతకాయ పచ్చడైనా కమ్మగానే ఉంటుందినీకు. ! !

జయ — పోనీ నీవు పాడరాదమ్మా ఏదైనా కొత్తపాట?

మీన — నాకు ఇంగ్లీషు పాట వచ్చు

శాంతమ్మ — పోనీ అదే పాడు వింటాము ఏదైతేనేం పాడటానికి ?

జయ — పాడవే.

మీన — పాడతాను విను.

There are ten green bottles hanging on the wa
Hanging on the wall
If one green bottle happens to fall
There are still nine green bottles hanging o
the wall.

(శాంతమ్మ తెల్లపోయిచూస్తూ ఉంటుంది. జయ విని విరగబ నవ్వుతుంది)

జయ — ఇదేం పాటే ?

శాంతమ్మ — ఇప్పుడు నీవు...పాడింది పాటటే అన్నావుగా !!

జయ — పాటనే ... (నవ్వి) ...ఇంగ్లీషు పాటలు అల్లాగే ఉంటాయి ......ఇక చాలుగాని అమ్మా అధ్యాత్మ రామాయణ కీర్తన ఒకటి పాడవే.

శాంతమ్మ — దానికేం భాగ్యం... పాడతా నమ్మా...

(కృష్ణుని చల్దులు పాడుతూ ఉంటుంది)

మీన — అమ్మా...అమ్మా...పోస్టుమన్ వస్తున్నాడే!! ఉత్తరం ఏమైనా ఉందేమో ! మాస్టరు గారింటికి వెళ్ళాడే అమ్మా. మనకేమైనా ఉత్తరం ఉందేమో అడగనా ?

శాంతమ్మ — పిచ్చా ఏమిటే నీకూ? మనకిప్పుడు ఎవరు వ్రాయాలె ! అక్కయ్య కూడా ఇక్కడే ఉందాయె !

మీన — (కొంటెగాచూస్తూ) ఏమె జయక్కా ? ఎక్కడ నుంచి అయినా ఉత్తరం రావాలా ?

జయ — (సిగ్గుపడి) ఏమోనే నన్నడిగితే. నాకేం తెలుస్తుందే!

మీనా — అబ్బ! ఎంతెసంగనాచివే!! బావ దగ్గరనుంచి ఉత్తరం వస్తుందే మోనని నీవు అనుకోలా!! నవ్వొతుంది పైగా! అమ్మా చూడవే ఎట్లా నవ్వుకొంటున్నదో...... నా మాట అర్థమేమో!!

శాంతమ్మ — పోనీ లేవే.....అల్లరి చేయకూ.

జయ — వెళ్ళి పోయినాడా!

మీనా — పోయినట్లే ...ఉన్నాడు — (సందేహంగా) అదుగో......వస్తున్నాడు!! ఉత్తరం ఏమైనా ఉందేమో అడగనా?

శాంతమ్మ — అడగటం ఎందుకే? ఉత్తరం ఏదేనా ఉంటే అతనే ఇచ్చిపోతాడు! పట్టు కెళ్తాడా?

మీనా — (ఎగురుతూ) ఇటే వస్తున్నాడు!
(జయ లేచిచూస్తుంది) మన ఇంటికే! నవ్వుతున్నాడు కూడాను! అమ్మా. అమ్మా. రావే. రావే ఏమే అమ్మా మనఇంటికే వస్తున్నాడే!!

శాంతమ్మ — రానీయవే!! ఎందుకట్లా ఎగురుతావు!!

మీనా — ఏం అబ్బాయి, మాకేనా ఉత్తరం? నే జెప్పలా? నాకు తెలుసూ! ఇది బావ రాసిందేనా అక్కయ్యా!!

జయ — ఇల్లా...ఇయ్యి (అని ఉత్తరం లాక్కోబోతుంది. మీనా పారిపోతుంది)

మీనా — ఆ ... నే నియ్యను ... అమ్మా బావ రాసిందేనే !...

శాంతమ్మ — నీకెల్లా తెలుసే ఎవరు వ్రాసిందనీ... ఒకవేళ మీ నాన్నగారి ఉత్తర మేమో చింపబోకు సుమీ

మీనా — (అడ్రసుచూస్తూ) ఆశ్చర్యంగా నాన్న పేరుందే !!

శాంతమ్మ — అయితే బల్లమీద పెట్టేశెయ్యి

జయ — (తెల్లపోయి) నాన్నదా ?

మీనా — (లేగదూడలాగ ఛంగున గంతేసి) కాదేవ్. అమ్మా నాన్నగారి కేరాఫ్ జయలక్ష్మి అని ఉందే !! అక్కయ్యకేనే ! ఇకేం ! బావరాసిందేనే ! నే జెప్పలా ?

జయ — (సంతోషంతో) ఇల్లా ఇయ్యి అల్లరి చెయ్యకా. (అని మీనచేతిలోనుంచి ఉత్తరం లాక్కోబోతుంది. మీనా అందకుండా పరుగెత్తుతుంది)

మీనా — ఇందవే...నాకెందుకు నీ ఉత్తరం. (అని నిలబడుతుంది. జయ అందుకుంటానికి వెళ్ళగానే) అమ్మా ఎంతాశే ! (అని దూరంగా నుంచుని ఎగురుతుంది సంతోషంతో)

శాంతమ్మ — మీనా, ఏమిటా ఎగురుడూ ? దాని మొగుడు వ్రాసిన ఉత్తరం అంటే. దానికి ఆశ గదూ !

మీనా — ఆశేలే...... చింపనా...చింపుతా

శాంతమ్మ — అక్కయ్య కియ్యవే మీనమ్మతల్లీ

మీనా — చింపుతున్నానేవ్ ...... చింపు ...... తు ...... న్నా ...... ను ...... (చింపబోతున్నట్లు

నటిస్తుంది)

జయ — వద్దని నీకు కాదూ చెప్పేది ! ఇల్లా గడ్డం
ఇయ్యావా ! (మీనా పాలుతాగిన ఆవుదూడలాగ గ...కుండా
జయ నిలబడి చూస్తుంటుంది) ...స్తూఉంటుంది.

మీనా — నీ మొగుడు వ్రాసిన ఉత్తరంపుకు త్రిప్పి, మళ్ళీ
ఎందుకమ్మా అంత ఆశా ? ...ంటుంది)

శాంతమ్మ — నీకూ మొగుడుంది కదూ...
ఆశ ఏమిటో ! నీవు చించి చూడ... ప్రియమైన జయకే !
ఇచ్చేశెయ్యి.

జయ — ఇల్లా ఇచ్చేశెయ్యవుగా అమ్మా.

మీనా — (తల్లిదగ్గరకుపోతుంచూడాలని ప్రయత్నించేసి) పో
(తగ్గుగొంతుకతో) ...ద్దులే. నేను అసలు చూడనే చూ

శాంతమ్మ — అక్కడ... ప్రియమైన జయకు...ప్రియమైన
...ఎందుకు చెప్పానో...వినాలి. ...క్కి సాగదీసి ఆమాటలో ఉం

మీనా — ఇందవే.....నీ మొగుడు
నీవే చదువుకో నాకేం వద్దులే అమ్మా (అని ....పెళ్ళా
ఉత్తరం రా

జయ — (అందుకోబోతే...మీనా...ఇస్తున్నట్లు గ
చెయ్యి వెనక్కు లాక్కుంటుంది అమ్మాఅంటూ) అబ్బ, ఏడ్పి
చుకు తింటున్నావు ! పోనీ నీవే చదవ్వే.

మీనా — (బుద్ధిమంతురాలై సీరియస్‌గా) నీమొగుడు
రాశాడుగా నువ్వే చదువుకో. ఇందమ్మ నీ ఉత్తరం : (బుడ్డ
మూతితో ఇచ్చేస్తుంది)

ని. ౨

రాసిం దేశాం. జయ ఉత్తరాన్ని అందుకొని ఒకమూలగా ఒదిగి

శాంతమ్మ జాగ్రత్తగా, నెమ్మదిగా చింపి, ఉత్తరాన్ని తీసి

మీ నాన్నగారి ప్రారంభిస్తుంది. శాంతమ్మ కుమార్తె వంక తదేక

మీన —(అడ్రెస్ సంతోషిస్తుంటుంది.

శాంతమ్మ — అయితే పంక్తి చదివే సరికే జయకు అప్రయ

జయ —(తెల్లపోయి) నీకేగా ఉత్తరం చదువుకొంటూ

మీన —(లేగదూడలాగ

అమ్మా నాన్నగారి కేరాఫ్ నే పునకు జేరి మోకాళ్ళ మీద

అక్కయ్యకేనే! ఇకేం! బావగా చూస్తుంది. ఆ ఉత్తరం

జయ —(సంతోషంతో) ఇల్లు హాస్యమైన సంగతి తెలుసు

(అని మీనచేతిలోనుంచి ఉత్తరం న్నవి చేస్తుంది. పెదవి లోపలకి

అందకుండా పరుగెత్తుతుంది)

మీన — ఇదవే... నాభ యిన, విచిత్రమైన రహస్యాన్ని

నందులకు పట్టరాన్ని సంతోషంతో,

తుంది. జయ అందుక

మగుల్తో అడుగు వేసుకొంటూ నడచివెళ్ళి;

(అని దూరంగా

ఏమో చెపుతుంది ఆమె నవ్వుతుంది.

మీన మళ్ళీ జయక్క వెనకాలచేరి ఇందాకటి మాదిరిగా చూడాలని ప్రయత్నం చేస్తుంది. కాని ఈమారు జయ ఉత్తరాన్ని దాచుకొని, మీనకు కనపడని పద్ధతితో చదువుకొంటూ ఉంటుంది మీన చిన్నబుచ్చుకొని జయ తనను అవమానపరచి నందులకు కోపంగా ఉంటుంది.

కాసేపు అయిన తరువాత మీనా తల్లి దగ్గరకెళ్ళి, మళ్ళీ ఏదో చెప్పాలన్న ప్రయత్నంలో అమ్మా, అమ్మా అని గడ్డం మునివేళ్ళతో నెట్టుతుంది. శాంతమ్మ వినిపించుకోకుండా జయమ్మ ఉత్తరాన్ని చదువుకోటంచూచి ఆనందిస్తూ ఉంటుంది. మీనా ఊరుకోదు. పీకి పీకి ఆమెదృష్టి తనవైపుకు త్రిప్పి, మళ్ళీ చెవులో "ప్రియమైన జయకేఅమ్మా" అంటుంది)

మీనా — ఉత్తరం చూడ నీయవు కదూ...
నే చూశాలే ...... అమ్మా ... ప్రియమైన జయకే !
(నవ్వుతుంది)

శాంతమ్మ — సరే. చెప్పావుగా అమ్మా.

మీనా — (మరుసారి ఉత్తరంచూడాలని ప్రయత్నించేసి) పో నీలే అమ్మా నాకు చూపొద్దులే. నేను అసలు చూడనే చూడనూ!(బుడ్డమూతిపెడుతుంది. ప్రియమైన జయకు...ప్రియమైన జయకు...(అనేక రకాలుగా నొక్కి సాగదీసి ఆమాటలో ఉండే మాధుర్యానంతా వలకబోస్తుంది)
ఒక అమ్మాయి మొగుడు ఏమన్నా.............పెళ్లాని కే......(నవ్వు.)- "ప్రియమైన జయా" అని ఉత్తరం రాశాడు.

రత్తమ్మ — (ఇంటిప్రక్కఆవిడ. ముసలిముత్తైదువ. వస్తుంది) ఏమమ్మా శాంతమ్మ వదినా...ఏమిటి సంగతీ?

శాంతమ్మ — రా వదినా...రా...మరేం సంగతులు లేవు...

రత్తమ్మ — మీనా ఎందుకూ అట్లా ఎగురుతుంది?

మీన — ఏం లేదు అత్తయ్యా ....
ఒకమ్మాయి మొగుడూ.........(నవ్వు)

రత్తమ్మ — ఎందుకే అంత నవ్వా?

జయ — దాని సంగతి ఎరగవు అత్తయ్యా అది అంతే!

శాంతమ్మ — దాని మొగుడు ఉత్తరం వ్రాశాడు; అది చదువు కొంటున్నది. అదీసంగతి అంతకంటే మరేంలేదు.

రత్తమ్మ — దాని మొగుడు వ్రాసిన ఉత్తరం అది చదువు కొంటూంటె...ఇదెందుకూ ఇట్లా ఎగురుతుందీ!

మీన — అదిగాదు...అత్తయ్యా...(నవ్వుఆపుకో లేక విరగబడి నవ్వుతుంది)

రత్తమ్మ — ఏమిటే...పిచ్చి పిల్లా...సంగతేమిటో చెప్పి మరీనవ్వా.

మీన — అదికాదు అత్తయ్యా...బావే...అక్కయ్యకు ఉత్తరం వ్రాశాడు—(మళ్లీనవ్వుతుంది)

రత్తమ్మ — రాస్తేఏం? మొగుడు పెళ్ళానికి ఉత్తరం రాసుకోట్టే! ఎందుకానవ్వా?

మీన — ఉత్తరానికి కాదు అత్తయ్యా...మరిటా......(నవ్వు)...పెళ్ళాంటా......ప్రియమైన జయటా!! (పక్కలు పట్టుకొని విరగబడి నవ్వుతుంది)

రత్తమ్మ — ఓస్......ఇంతేగద! అబ్బురమూ ఏమిటి? ఈమాత్రానికే ఎందుకే అంత ఎగురుడూ? నీకూ వస్తాడుండు

...వెక్కిరిస్తూన్నావు! నీ మొగుడు ఏం రాస్తాడో ఆలోచించుకో!

మీనా — నాకు మొగుడు లేడుగా!

రత్తమ్మ — లేకపోతే రేపీ పాటికి వస్తాడు. వచ్చి......

మీనా — ఆ...వచ్చి.......వచ్చి ఏంజేస్తాడు? చెప్పు!

రత్తమ్మ — ఆఁ వచ్చి ఏం జేస్తాడా? వచ్చి మెత్తగా తంతాడు...సరేనా?

మీనా — అట్లయితే...నేను...అసలు పెండ్లి చేసుకోనుగా

రత్తమ్మ — మాచక్కా చేసుకోంటావు! నీవుచేసు కోంటావా నీతల్లో జేజెమ్మచేసు కోంటుందా!

మీనా — ఆ...చూద్దాం..."వలదు...వలదు. వివాహంబు వలదు నాకు విద్యాలందే సుఖము వెలయునాకు"

రాదే...చెలీ

నమ్మరాదే చెలీ

మగవారిని...నమ్మరాదే చెలీ (అంటూ పరుగెత్తి పోతుంది.)

శాంతమ్మ — నీకొడుక్కు చేసుకోవమ్మాదీన్ని.!

రత్తమ్మ — నా కొడుక్కు చేసుకోంటే...ఈగడుగ్గాయ సరిగ్గా కాపురం చేస్తుందనే నీవనటం! ఇప్పుడే ఇట్లా ఎగురుతున్నదే గజ్జల గుఱ్ఱంలాగ? ఈడొస్తే ఇమానిఒస్తుందంటా? వాణ్ణి కాసికి అమ్ముకొస్తుంది గాని! సరేగాని ఇంతకూ అల్లుడు ఏం రాసినట్లు?

శాంతమ్మ — ఏదీ—? ఏమమ్మాజయా...ఏం రాశేడే? మేము వినోచ్చా? (అని పక్కావిడను చూచి నవ్వుతుంది)

రత్తమ్మ — పోనీ...ఉత్తరం...అంతా చదవొద్దులే అమ్మా...సంగతు లేమిటో చెప్పు. అంతే చాలు సంతోషిస్తాము.

జయ —(నవ్వుముఖంతో) పెద్ద రహస్యాలు ఇందులో ఏమీ లేవే...అమ్మా నువ్వేచూడు. (ఉత్తరం తల్లికిస్తుంది.

శాంతమ్మ —(ఉత్తరాన్ని తలక్రిందుగా పెట్టిచూచి) అఁహా అక్షరాలు అలికేసి నల్లగా ఉన్నయి. నీవు చదువు వొదినా... వింటానూ.

రత్తమ్మ —(బారెడుదూరంలో పెట్టి) అఁహా నాకూ చూపు ఆనటంలేదు. కళ్లజోడు కావాలె. ఎందుక్కాని ఇదంతానూ నువ్వే చదవ్వే... జయమ్మా... (అని ఉత్తరం జయచేతికిస్తుంది)

మీనా — (ప్రవేశించి) — నేను చదువుతాను పోనీ ఇల్లా ఇయ్యి ఉత్తరం అత్తయ్యా.

శాంతమ్మ — కాదులే అమ్మా... దాన్నే చదవనీ నువ్వు ఇల్లారా. తల్లీ...నాదగ్గరకూర్చో. అక్కయ్య చదువుతుంటే అంచక్కా విను. ఇహ చదువు తల్లీ. చదవ్వే, సిగ్గేమిటి?

రత్తమ్మ — ఓయబ్బ!...ఏంసిగ్గమ్మా! చదువమ్మా వింటాము.

జయ — సిగ్గుకాదే... చదువుతానే అమ్మా విను మరి ఆవిడతో గుసగుసలాడతావే...?

శాంతమ్మ — ఉఁ లేదులే... కానీయ్

జయ —మీరిద్దరూ అల్లాగ ముసిముసి నవ్వులు ...... నవ్వుతూంటే... నేనేంచదివేదే!!

రత్తమ్మ — లేదు లేదమ్మా—ఊరుకో వదినా ఊ. కానీ.

జయ —(సిగ్గుపడి) నేను ....(నవ్వుతుంది)

శాంతమ్మ —(అంతా నవ్వుతారు.) ... నువ్వే నవ్వుతుంటివి! చదువు చదివే శెయ్యి...... ఏముందేం మహాభాగ్యం!!

జయ —(ఉత్తరం చదువుతుంది) "నేను ఇక్కడ కులాసాగా ఉన్నాను"

మీనా —(వేచి) ఆఁ ఆఁ అది చదవ్వేం మొదట్లో వ్రాసింది!

రత్త —మొదట్లో వ్రాసిందేమిటే! ... పోనీ అదికూడా చదువు వింటాం.

మీనా — మొదట్లో, ప్రియమైనజయా అని వ్రాయలా... (మళ్ళీ నవ్వు)

శాంతమ్మ — అది విన్నాంగా ఇఁహా చదవనీ.

మీనా — ఇహా చదవ్వే ... (వెక్కిరింతగా)

జయ — నేను ఇక్కడ కులాసాగా ఉన్నాను. మా అమ్మా నాన్నా గుంటూరు వెళ్లారు. మా అక్కయ్యకు పురుడు వెళ్లింతరువాత వస్తారుట.!

శాంతమ్మ — ఎప్పుడో ఎప్పుడు వస్తారు. ... ఇందులో ఏముందే ... అల్లాగ నవ్వుతారు. ఏమమ్మా వదినా ఎందుకూ అల్లా నవ్వుతారూ!

రత్తమ్మ — ఏదో పిచ్చిపిల్లలు. ఊఁ ఇంకేం రానీ ... జయా ... చదువు మరీ.

జయ — "నేను హోటల్లో భోజనం చేస్తున్నాను."

శాంతమ్మ — ఇంకా ఇబ్బంది ఏముందీ!... ఏమమ్మా! హాయిగా హోటల్లో భోజనం చేస్తాడు! ఏమంటావు!

జయ — హోటలు భోజనం నాకేమీ నసిగాలేదు. (అని ఫక్కున నవ్వుతుంది)

శాంతమ్మ — ఎందుకే ఆనవ్వు... అంతా నవ్వుతున్నారే!! ఏముందమ్మా ఇందులో!!

మీనా — (తల్లిబుగ్గమీదపొడిచి) నీకేం. అర్థంకాదు. బావ ఉత్తరంలో మొదట- మానాన్న అమ్మాలేరూ అని వ్రాయలే.

శాంతమ్మ — వ్రాస్తే?

మీనా — వ్రాస్తే నేను ఒక్కణ్ణే ఉండలేనూ... నీవు చెప్పు నరా అన్న మాట!

శాంతమ్మ — (ముక్కుపై వేలేసుకొని) అల్లాగటే!

మీనా — అందుకని హోటలు భోజనం నసిగా లేదు

శాంతమ్మ — అందుకని భోజనం నసిగాలేక పోవటం ఏమిటే.

మీనా — పీతలకాయ. నీకేం అర్థంగాదు. హోటల్లో అన్నం నయించటం లేదూ అంటే ఏమిటి?

శాంతమ్మ — ఏముందే?

మీనా — అక్కయ్య వెళ్ళి... వండిపెడితే గాని... ఆయనకు ... అన్నం... నయించదట!! ఇప్పుడు తెలిసిందా?

శాంతమ్మ — నాతల్లే, ఎంతఅర్థం ఉందే!! నాకేం తెలుస్తాయమ్మా ఈ అర్థాలన్నీనూ? నే నేమన్నా చదువు

కొన్నానా, పెట్టానా ?

మీనా — దీనికేం చమువు అక్కల్లేదే ఇది కావాలె.. (నెత్తిమీద కొట్టుకుంటుంది)

శాంతమ్మ — నాకు అదీ లేదూ...ఇదీ లేదూ...జయమ్మా ...ఇంకా ఏమన్నా ఉందా అయిపోయిందా... ఉత్తరం ?

జయ — ఇంకా రెండు ముక్కలున్నాయ్ "పాలపున్నమ్మకు ఎంత ఇవ్వాల్సింది నాకు తెలియదు. అది డబ్బుకోసం రోజు రోజూ తిరిగ పోతున్నది."

శాంతమ్మ — పాలపున్నమ్మ సంగతి ఎందుకమ్మా ఈ ఉత్తరంలో ?

జయ — ఆ పాలదానికి ఎంత ఇవ్వాలో ఆయనకు తెలియదు! అది రోజురోజూ లెఖ్ఖకు గోలచేస్తున్నది కామోసు!!

శాంతమ్మ — ఏం విచిత్రమమ్మా, లెఖ్ఖజూచుకొని ఇచ్చి పంపలేదూ ?

రత్తమ్మ — నీదంతా ఓ వెర్రిగోడవా !! గ్రహించ లేవూ? అదో నెపము !!

మీనా — జయక్క వెళ్ళి లెఖ్ఖచూస్తేనేగాని తేలదు ఆ చిక్కు. అదీ సంగతి !! తెలిసిందా ?

రత్తమ్మ — ఇప్పుడు తెలిసిందమ్మా. ఈ ఉత్తరంలో సంగతంతా ఏమిటంటే...పెళ్లాన్ని తత్‌క్షణం తిరుగుటపాలో పంపమని.

మీనా — అక్కయ్యను తిరుగుటపాలో పంపెయ్యావే.

అనమ్మా. అదికూడా ఆలస్యం కావచ్చు: పెళ్ళిగాంయిూడ నంపేద్దాము అక్కయ్యా !!

జయ — (కోపం నటిస్తూ) మీనా, ఏమిటదీ ?

శాంతమ్మ — అంతేనటే జయమ్మా అర్థం.

రత్తమ్మ — దాన్ని అడగాలటే ... తెలియటంలా ? (నవ్వు) హోటలులో భోజనం సరిగా లేదంటే అర్థం తెలియటం లేదటమ్మా వదినా ? (నవ్వు)

జయ — కామరే... అత్తయ్యా ఆయనకు నిజంగా హోటలు భోజనం పడదు.

మీన — అత్తయ్యా... ఇప్పుడు తెలిసిందా? జయక్క మాట విన్నావా? దీనికీ ప్రేమనే మొగుడంటే... ప్రియమైన మొగుడు! (వెక్కిరిస్తుంది)

శాంతమ్మ — ఈ డొంక తిరుగుడు అంతా ఎందుకమ్మా? పోనీ... నీవు వెంటనే బయలు దేరిరా... అని వ్రాయకూడదూ?

రత్తమ్మ — నీవంతా ఓగోడవ అల్లారాస్తాగుటమ్మా ఇప్పటి కాలం కుఱ్ఱవాళ్ళు అయితే మటుకు సాంప్రదాయంలో పెరిగిన వాళ్ళు ఇల్లాగే వ్రాస్తారు వదినా!

శాంతమ్మ — చాలా తమాషాగా వ్రాశాడు! గొప్ప అల్లుడే! ఉత్తరం అయిపోయిందా అమ్మాయీ!

జయ — అయిపోయినట్లే. ఇంకా రెండు ముక్కలున్నాయి.

రత్తమ్మ — అవికూడా వినిపించవే జయా. ఇంకా ఏమి

తమాషాగున్నయ్యోయ్!!

జయ — తమాషాలు ఏమీ లేవు! అత్తగారికి మామగారికి నమస్కారములు మావూరు వల్ల చి॥ మీనాక్షిని చూడాలని ఉంది. చిన్నప్పటి బాల్య స్మృతులు జ్ఞాపకం వస్తూ ఉంటాయ్

శాంతమ్మ — ఈ భాష నాకూ అర్థం అవుతున్నది. అయితే వాన్ని కూడా తీసుకుని రమ్మనా ఆయన అనటం?!

మీన — అది! అమ్మయ్య... మా అమ్మకు ఇప్పుడిప్పుడే తెలుస్తున్నాయి సంగతులు!!

రత్తమ్మ — ఒక వేళ మీరేమన్నా ఆటంకం చెబుతారని నమస్కారాలు కూడా పారేశాడు.

శాంతమ్మ — తమాషాగా ఉందే. అల్లుడు గడుసు వాడు సుమీ. (నవ్వుతూ) హోటల్ భోజనం పడటం లేదూ? పాల లెక్క చూడటం కూడా తెలియదు పాపం!!

జయ — కాదులే... అమ్మా... ఆయనకు నిజంగా తెలియదు. ఇటువంటిగొడవ లేమీ పట్టించుకోడు. అంతా నేనే!!

రత్తమ్మ — ఇంకెందుకు కమ్మా ... దీని సంగతికూడా తెలియాలా ఈ మాటలో!!

శాంతమ్మ — ఇంకా తెలియకుండా ఉండాల్సిందే!! అంతా తెలిసింది. సరేలే... మీనాన్న రానీ ... రేపే కాబోలు దశమి ...సరే జయా ... ... రేపే బాగుంది.

మీన — (దీర్ఘాలుతీస్తూ) నేను ... కూడా ... వెడతానూ.

శాంతమ్మ — దాని మొగుడింటికి నీవెందుకే ?

జయ — ఎక్కడా మొగుడు దొరక్కపోతేఅక్క మొగుడే దిక్కు అన్నారు.

మీన —నాకు మొగుడు దొరక్కేమే ? నేతల్చుకొంటే ...ఒక్కటి ... రెండు మూడు ...ముగ్గురు మొగుళ్లున్నారు నాకు ... (వేళ్లమీదలెక్క పెడుతుంది)

రత్తమ్మ — ఎంత గడుసేఇది !

జయ — మీనా. వెళ్లుదాంరా.

శాంతమ్మ — సరే...అక్కయ్యానీవూ బట్టలుసర్దుకోండి.

జయ — (ఉత్తరాన్ని రెవికజేబులోపెట్టుకొని) రావే మీనా వెళ్లిపోతారు)

శాంతమ్మ — జయమ్మచూశావా వదినా! దానికివెళ్ళాలనే ఉంది !!

రత్తమ్మ — ఇంత వెర్రిదానవే మమ్మా ఉండదు టమ్మా.

శాంతమ్మ — ఉంటుంది. ఉంటుంది. ఏదోకన్న కడుపుకా బట్టి ...(రుద్ధకంఠం) అమ్మాయి మళ్ళీ అత్త వారింటికి వెడుతుం దీ అంటే కష్టంగా ఉంటుంది.

రత్తమ్మ — ఏమిటి వదినా. (కన్నీరు) ఆడపిల్లలను కన్నాం. ఒకఅయ్యచేతులో పెట్టాం. ఇకమన దేముందిచెప్పు ! అయినా దాని కేంతక్కువ! అత్తవారింట్లో అయినా అదిఒక పనీ పాటా చేయక్కర్లేదు. జమీందారు బిడ్డలాగు గడుస్తుంది.

శాంతమ్మ — దాని కేం తక్కువ వదినా. ఆ అత్తగారై

నా, ఏమాట కామాటె చెప్పాలె ... పార్వతీ దేవి లాంటిది. కోడల్ని ఇవతల చెంబు అవతల పెట్టనియ్యదు. కొడుకూ కోడలూ చిలకాగోరంకులా ఉంటే చూచి సంతోషిస్తుంది.

రత్తమ్మ —అదే మనకు కావల్సింది ! జయమ్మ కడుపు ఫలించి నాలుగు పూలూ నాలుగు కాయలూ కాస్తే...

శాంతమ్మ — ఆఁ .అంతే......వదినా...అంతే అంతకంటే కావల్సిందేమిటి !

రత్తమ్మ —(తగ్గు గొంతుకతో) అవునుగాని ... వదినా ఏమన్నా ? ....

శాంతమ్మ — ఏచ్చే ... ...ఏదీ ... ...

రెండవ రంగం

[పడకగది. ఒకపక్కగా ఒకబల్ల దానిపై నిఘంటు కాలు చిందరవందరగా పడేసి ఉన్నాయి. ఏవస్తువూ ఉండవలసినచోట ఉండదు. బాబుఆగదిలో ఒంటరిగాఉంటాడు. బాబు జయభర్త. మోచేతులు వరకు ఉన్నచొక్కా. కొంచెంవిసుగ్గా, విచారంగా ఉంటాడు. ఇంతలోకిచాకలిది వస్తుంది.]

చాకలి — బాబయ్యా.

బాబు — ఆ... ఎవరూ ? నీవా...చాకలీ... బట్టలు తెచ్చావా...రా.

చాకలి — తెచ్చానండి బాబయ్యా... పద్దుచూస్తే...

దాని ప్రకారం అప్ప జెప్తానండి.

బాబు — అదే... అదే చూస్తున్నానే ఎక్కడాకనిపిం చటంలేదు...ఎక్కడ పెట్టిప్పిందో ఆమహారాణి! ఇంటికైన ఆపిని లేకపోతే చూశావ్రా ... చాకలీ... ఏమ్హిక్క కనపడదు....

చాకలి — అంతేనండి బాబయ్యా. మొగోరికేం కనపడ త్తయండీ, ఆడోరు పెట్టిన వస్తువులు.

బాబు — (పుస్తకాలూ అవీ బల్లమీాది నుంచి క్రిం దపడేసి)

ఉహూ కనపడలేదు. అయితేనూడు చాకలీ ఎక్కడ పెడు తుందే పుస్తకం మీాఅమ్మగారూ ?

చాకలి — పరుపు కింద సూడండి బాబయ్యా

బాబు — అవునవునేవ్ ...(పరుపుఎత్తిక్రింద పడేసి) ఏదీ? ఇ క్కడాలేదు ఇహ నేను వెదకలేను గాని, ఆ బట్టలు అక్కడ పెట్టెళ్ళు మీా అమ్మగారొచ్చి, లెఖ్ఖ జూచుకొంటుంది.

చాకలి — ఎందుకండీ బాబయ్యా, వంటింట్లో సూదిరండి

బాబు — అక్కడ కూడా చూసి వస్తానుండు. అయినా ఈ ఆడవాళ్ళ దాపరికాలు ప్రాణాలు తీస్తయి.

చాకలి — చూడండి బాబయ్యా...ఆకాడే ఉంటుంది.

బాబు —(రెండు డబ్బాలు క్రిందపడేసి పుస్తకం వెదికి తె స్తాడు) ఊఁ...సరే...ఒక్కచోక్కానూ...దుప్పటీతేవాలె. సరే...ఇకపో (స్వ) అబ్బ కాస్త పడుకొంటే బాగుండు. గలీబులు మాసిన్నై. ఛీ,ఛీ దుప్పటినిండా మన్ను. (దుప్పటి దు

విప్పి) ఛా, ఇంటావిడ లేకపోతే, దుమ్ముఫాళీకూడా నామీంది కెగిరి పడుతుంది! మాజయ ఉంటే ఎక్కడిది వక్కడే అణిగి పడుంటుంది. (గడియారం పదకొండుగంటలుకొడుతుంది) పదకొండైందే!!

కాస్త నడుము వాలుస్తాను. (ఎవరో బయట తలుపుపైన టక్ టక్ మని ముమ్మారు కొడతారు) ఎవరది?

రాము — (సవినయంగా) రావుజే

బాబు — రామూ. నువ్వేనా. రావచ్చు.

రాము — పడక గదిలో ఉన్నావని సందేహించాను. అలవైకుంఠ పురంబులో, నగరిలో, ఆమూల సౌధంబులో పల, మందార వనాంతరామృతసరః ప్రాంతేందు, కాంతోపలోత్పల, పర్యంక రమావినోది.......................... (రాగంతో పద్యంపూర్తిజేసి)...ఇల్లంతా....ఇల్లాగ ఉందేం?

బాబు — ఏం?

రాము — అబ్బే ఏం లేదులే. ఏదో...ఇదిగా ఉంది

బాబు — అల్లాగ చూస్తావేంరా! నీ...కేమైనా పిచ్చి ఎక్కిందా?

రాము — నాకా? పిచ్చా? అబ్బే నాకేం పిచ్చి ఎక్కలేదు ఇంకా. మానవుడికి ఉండేది పిచ్చి చిన్నప్పుడు అదైనా ఇప్పుడు లేదు పోయింది. సరేకాని .... నీవు అల్లాగ ఉన్నావేమిరా అంటూ? (నవ్వి)

బాబు — ఎల్లాగ ఉన్నానూ!

రామూ — నీవు కూడా ఏదో......ఇదిగాఉన్నావూ

బాబు — మరేంలేదూ...కొద్దిగా నీరసంగాఉంది.

రామూ — నీరసంగా ఉందీ?...కొద్దిగా తిక్కతిక్కగా కూడా ఉంటుంది!! ఇవా ఎందుకూ? Night starvation This is evidently a case of Night starvation. తెలిసిందా?

బాబూ — ఏమిటి నీ ఉద్దేశం?

రామూ — ఏమిలేదురా...రాత్రిళ్లు...నీకు అన్నం సహించటం లేదన్న మాట!...అదిసరేగాని. అమ్మా, నాన్నా ఉన్నట్టు లేరేం?

బాబు — లేరు. గుంటూరు అక్కయ్యగారింటికివెళ్ళేరు.

రామూ — మరి మా వదిన గారూ.?

బాబూ — ఆవిడా దయచేసింది పుట్టింటికి.

రామూ — అదీ సంగతి...అల్లాగ చెప్పరాదూ! అందుకనే అల్లాగ ఉన్నావు!!

బాబు — అన్ని సార్లు అంటున్నావు. ఎల్లాగ ఉన్నానేమిటి?

రామూ — ఎల్లాగ ఉన్నావని చెప్పేది! దుష్యంత మహారాజులంగారికి శకుంతలపై అనురాగం కలిగిన తరువాత నిద్రపట్టింది, కాదట! తలక్రింద చెయ్యి పెట్టుకొని పడుకోగా కన్నీటి వలన ముంజేతి కంకణాలలో తాపబడినటువంటి మణులు నీరెక్కి మలినంతో కూడుకొన్నవి అయినాయట!

అల్లాగ ఉంది స్థితి!!

బాబు — బాగేనే ఉంది

రాముా — నిజంగా, నేను ఇల్లు చూచినపుడే అనుకొ న్నాను ఇంటావిడ లేదా ఏమిటి చెప్మా అని. బాగానే ఉంది ! ఎంతపని జరిగిపోయింది!

బాబు — ఏం, జరిగిందని అల్లా ఇదై పోతావు!

రాముా — ఇంతకంటే, ఏం జరగాలె!! పెద్దవాళ్ళు లేని స మయంలో నిన్ను ఒంటిరిగా వదిలేసి వెళ్ళిపోయింది: ఇల్లాంట ప్పుడు, భోజనం సరిగా లేక పోవటంలో విపరీతం ఏమీా లేదు, (ఈమాటలు దీర్ఘాలుతీస్తూ అంటాడు)

బాబు — నీముఖం...ఇహ ఊరుకో

రాముా — ఊరుకోంటానికి కాదు...ఇల్లాంటప్పుడు భో జనమే కాదూ. గ్రుక్కెడు మంచినీళ్లు కూడా లోపలికి పోవు నేను కొన్నావో...............

తెలిసిందా?.........అయితే క్రొత్త పరిస్థితు లేర్పడి ఆమె గారు వెళ్ళిందా?..............అంటే..............

బాబు — అంటేలేదు...గింటేలేదు గాని ఇహ ఊరుకో. అసలు అల్లాంటిదేం గాదు.

రాముా — (ఉద్రేకంతో) అల్లా అయినట్లయితే నిష్కా రణంగా...అంటే...ఏమీా...కారణం లేకుండా వెళ్ళి ఉండి నట్లయితే...ఇది కేవలం అన్యాయం... అత్యంత ఘోరము. భరత దేశం కాబట్టి...ఇట్టి దుర్భర దురంతాలు జరగటానికి

పిల్లేంది.

బాబు — పిచ్చికేక లెయ్యక...ఎవరైనా వింటే నవ్వుతారు. ఊరుకో,

రామూ — ఊరుకోను...ఇట్టి అన్యాయాలు నాకళ్ళెదుటనే జరుగుతుంటే నేను ఎల్లాగ ఊరుకోను. (ఒక్కొక్క మాటే విడివిడిగా నొక్కి అంటూను) ఆడవాళ్ళు పుట్టిళ్ళకు వెళ్ళకూడదూ అని ఒక కఠిన శాసన నిర్మాణానిక్కై నా జీవితం ధార పోస్తాను.

బాబూ — అల్లాగే కానీ. అయితే ప్రస్తుతం కేకలెయ్యక కూర్చో......సోడా కావాలా ?

రామూ — వద్దు (కోపం. ఇంకా తగ్గలేదు)

బాబు — ఇంక...కాస్త ధూమపానం చెయ్యి.

రామూ — (శాంతించి) అయితే......నీవు హోటల్లో భోజనం చేస్తున్నా వన్నమాట.

బాబు — ఆ, అంతే...మరేంజేస్తాం.

రామూ — అవుననుకో...ఊ...సరే...అయితే...... కోటాయ్ కనపడడేం !!

బాబు — వాడికి కడుపు నొప్పిగా ఉందట నిన్నా ఇవ్వాళా రాలేదు.

రామూ — కడుపు నొప్పా ?

బాబు — ఏమిట్రా వెర్రి వెధవా...కడుపు నొప్పి అంటే అంత విచిత్రంగా చూస్తావేం అదేదో అపాయకరమైన జబ్బు

అయినట్టూ ?

రాముా — కాను. కాదు చెప్తా. విరోచనాలు కూడా ఉన్నాయా ?

బాబు — ఆ...ఉన్నాయి.

రాముా — అయితే డోకులు కూడా ఉన్నై అన మాటేగా ?

బాబు — ఏమో తెలియదు.

రాముా — ఇంకెందు కూ ఉండే ఉంటాయ్ తప్పకుండా ఉంటాయి పాపం !

బాబు — ఏం, అల్లా అన్నావు.

రాముా — వ్రాళ్ళో కలరా జోరుగా ఉంది.

బాబు — అహా వీడికి కలరా కాదు బాగానే ఉన్నాడు.

రాముా — కావచ్చు. సంగతి చెప్పాను. అదీ సంగతి అయితే......బాబూ...ఏదీ ప్యాకెట్ (వెలిగించి నిట్టూర్పు విడిచి) అయితే......నీవు హోటల్లో భోజనం చేస్తున్నా వన్న మాట.

బాబు — ఎన్నిసార్లు అడుగుతావురా ఆ ప్రశ్న ? అవును హోటల్లోనే భోంచేస్తున్నాను.

రాముా — అవుననుకో...... అదికాదు నేను వెర్రిగా అడగటం లేదు ఒకటి ఆలోచిస్తున్నాను. తెలిసిందా ?

బాబు — నీవు ఏమి చెప్పావని నాకు తెలియటానికి.

రాముా — అది కాదోయ్ వెర్రినాగమ్మ వ్రాళ్ళో...

కలరా... జోరుగా ఉన్నప్పుడూ......నీవు...హోటల్లో తిండి తినటం...అస్సే మంచిది కాదు. ఇప్పుడు తెలిసిందా ?

బాబు — అదా నీవనటం...అయితే సరే...నీవన్న మాట నిజమే...కాని ఏం జేయమంటావ్రా !

రాము — ఏం జేయ మంటానా ? కొస్త పొయ్యిమీద పెట్టుకోమంటా ?

బాబు — నిజమే కానీ...నాకు వంటచేయటం బొత్తుగా రాదు, ఇంత వరకు నే నెప్పుడూ...పొయ్యి రాజేసిన పాపాన పోలేదు.

రాము — ఓరే బాబూ వంట చేయటానికి ఏం తెలియాలరా ? ఏమ్మీ తెలియక్కరలేదు. చెయ్యటమే... తెలిసిందా అంతగా తెలియకపోతే... ఒక పాకశాస్త్ర పుస్తకం కొను. తెలిసిందా ?

ఎనిమిది అయినట్లుంది...నేను స్టేషను కెళ్ళాలె...సరే... అదీ సంగతి తెలిసిందా ?...ఏదీ...(ఒకసిగరెట్టు జేబులో వేసుకొని రెండవది వెలిగించి) ఎందుకు చెపుతున్నానో విను. గిద్దెడు బియ్యం వండుకో కాని...హోటలు కెళ్ళక... తెలిసిందా? గుడ్ బై ......

మూ డ వ ర ం గ ం

[అదే. ఇల్లు. కాని వంటఇల్లు......బాబు ధోవతి కట్టుకొని పైన తువాలా వేసుకొని ఉంటాడు. ఒకమూల ఆరిపోయి ఉన్నపొయ్యి — దానిపై గిన్నె. ఇంకో పొయ్యిమీద కూర

గిన్నె. ఇంటిముందు బండి ఆగిన చప్పుడు విని బాబు పీఠితలుపు తీస్తాడు. బండిలోనుంచి జయ, మీన, దిగుతూ ఉంటారు — జయ ఉప్పాడ జరీచీర కట్టుకుంది. మీన పరికిణీ కట్టుకొని పైన వల్లె వేసుకొంది.

బాబు — ఇవ్వాళ్లే వచ్చారే! మీనకూడా వచ్చిందే! ఏం మీనా?

ఆ మూట ఇంట్లో పెట్టవోయ్. ఆ జాడీ లేమిటి? సరే తీసుకురా. ఆ బుట్టలేమిటి?

మీన — పండ్లు బావా.

బాబు — (అన్యమనస్కుడై) పండ్లా? పండ్లెందుకూ?

మీన — ఇదేమిటే అక్కయ్యా! పండ్లెందుకూ అంటాడేమిటే? (నవ్వి) పండ్లు తింటారు బావా!

బాబు — అవును అవునులే...... నిన్ను చూచిన తరవాత మతికూడా పోయింది నాకు మీనా!

మీన — ఈ మధ్య నీకు ఎప్పుడొచ్చిందీ పోవటానికీ?

జయ — మీ సరసాలకేం గానీండి ... ఆతన్ని పంపేశెయ్యండి.

బాబు — పోతున్నాను.

జయ — నాదగ్గర చిల్లరలేదు.

బాబు — అల్లాగ అనరాదూ...... (పర్సు తెచ్చి) ఇందవోయ్......అంతేగా...ఇందు.

జయ — అల్లాగ ఉన్నారేమండీ.

బాబు — ....

జయ — మిమ్మల్నే ... అల్లాగ ఉన్నారేమిటి అంటా ?

బాబు — అహహ ఏంలేదూ ... ... ఎలాగున్నానూ ?

మీనా — హోటల్ భోజనం సరిగా లేదసి ప్రాణాలు కాదే ! (నవ్వి) భోజనం సరిగా లేకే. ఇల్లాగ అయిపోయినా డూనాపం

చెక్కిళ్లు చెమరించి చిక్కిపోయాయి
బంగారు మైచాయ కందు వారింది
తళుకు కన్నుల సొబగు తగ్గి పోయింది
అక్క ఆబ్సెన్సులో చిక్కాడు బావ.
చిక్కాడు చిక్కాడు
చిక్కి సగమైనాడు

జయ — ఊరుకో మీనా అల్లరిచేయక సికవిత్వాని కేం గాని. మీనా. ఇల్లంతా నానా గలీజుగా ఉంది చూశావా?

మీనా — ఉండక కేమరీ ! నువ్వులేకపోతే ఎల్లాగఉంటుం దే అక్కయ్యా ! ఆడది లేని కాపురం—వెన్నెల లేనిరాత్రీనీ !. .

జయ — ఎక్కడఉండాల్సినవి అక్కడ లేవుగద ! వంటిం ట్లోకి ఎందుకొచ్చిందిచెప్పూ ఈ టేబిల్ ? ...

ఈ త్రాసేమిటి ఇక్కడా ?

మీనా — నేనింకాచూడలేదు సుమీ. ఈత్రాసు ఎందుకు బావా ?

బాబు — త్రాసా త్రాసూ ... (తలగోక్కుంటాడు)

మీనా — అక్కయ్యా. నీవు కూర్చుని తులాభారం తూగొచ్చు. అంతేనా ?

బాబు — చెబుతా... ఇప్పుడు చూశావ్ కూరల్లో, పులుసులో, పిండివంటల్లో వెయ్యాల్సిన వస్తువులు. సరిగ్గా తూనిక ప్రకారం వేస్తే ... వంట రుచిగా ఉంటుంది ఏమంటావ్

మీనా — అవును బావా......(నవ్వు)

బాబు — అందుకని త్రాసు ఒకటి కొన్నాను. ఇది చాలా ఖరీదు అయింది కూడానూ !!

మీనా — (నవ్వు) చాలా బాగుంది బావా ఈ ఏర్పాటు_ అక్కయ్యా...... ఆ త్రాసేం చూస్తావు...ఇల్లా ఒక్కమాటు రావాలె. చూశావా ఈ ఏర్పాటు అంతా ? అల్లం...మిరపప్పు...జీలకర్ర... మెంతులు... ఆవాలు...ధనియాలు (నవ్వు) భేష్. భేష్. అంతా ఆసుపత్రిలాగ తయారైంది. (నవ్వు) ఇంకా తమాషా అంతా చూడలేదు మనం... వంటచేస్తున్నాడే బావ !...

జయ — ఇదేమిటండోయ్...వంటచేయటం ఎప్పుడు నేర్చుకొన్నారూ ?

మీనా — చదువుకొన్నవాళ్ళకేముందే..... పడిబడితే అదే ఊహామీదవచ్చేస్తుంది ! వంట ఏమిటి ! వడ్లదంపుడుఏమిటి ! ఏదిఅయినాసరే...ఇట్టేవచ్చేస్తుంది !

జయ — నీదంతా ఇదీ ... ఇంగ్లీషు చదువుల్లో నష్టదం

ప్రుడు ఉందా ?

మీనా — ఎందు కుండదే జయక్కా ! అన్నీ ఉంటై. ఇంత కూ నీవు అదృష్టవంతురాలవేఅక్కా. బావ నీకు పంచభక్ష్య పరమాన్నాలూ వండి పెడతాడు ఎక్కడైనా వేరుడు కాపరం పెడితే...... అక్కా......అక్కా...బావమీద పద్యంక ఉతున్నాను ఉండు...(ఆలోచించి క్షణం అయినతరువాత)... ఆ అక్కయ్యా...

అధిక బలుండైన భీమసేనుండే
వలలుడను పేరున వంటలవాడుఅయి
పలుతెరంగు పప్పుల పిండివంటలున్
ఒప్పుగజేసె మహీశుని మెప్పుగాంచ

నిచ్చలు షడ్రసంబులు, బావ, నీ
నచ్చిన పాకమునస్ పచనంబొనర్చిగో
ర్వెచ్చని పాయసంబులన్ పెట్టునులే
క్రొంజవుల్ జనింప ప్రీతిపుట్టగన్.

బాబు — పద్యం లాగానే ఉందే మీనా ఆ తమాషే...

మీన — (మాటకు అడ్డొచ్చి)...బావా. బావా. అయి తే ఆ వేలుకి కట్టేమిటి ?

బాబు — ఇందాక బెండకాయలు తరుగు తుంటే. వేలు తెగింది.

జయ — అయ్యొయ్యో...ఎందుకొచ్చిన అవస్థదిమీనాకూ!

బాబు — అవస్థ ఏముంది జయా. ఏదో సరదా పడ్డాను.

మీనా — బావకు ఇటువంటి సరదా కలగటం నీ అదృష్టం కాదుటే అక్కయ్యా ? నీవేం కష్టపడక్కరలేదు.

జయ — అయ్యో ! అయ్యో ! ఆయన వండటం. నేను తినటం !!

మీనా — వండలేకేమే అక్కయ్యా ఇదుగో చూడు అన్నం !

జయ — ఇదేమి అన్నమే ?...బియ్యం బియ్యంగానే ఉన్నాయి !

బాబు — బియ్యం...ఇంకా...అన్నంగా మారలేదు.

మీనా — పాపం పొయ్యి...ఆరిపోయిందే ! దానికేం గాని కూర వండాడు చూశావా ? బెండకాయ కూర దివ్యంగా తయారైంది !!

బాబు — ఇంకా తిరగమూతా, అదీ వెయ్యలేదు. వేద్దామని అనుకొంటూ వుండంగానే మీరూ వచ్చారు.

మీనా — వెయ్యాలా ఏమిటి ? వెయ్యక పోతే నేమి ? దివ్యంగా ఉందికూర !

జయ — ఏదీ ?...ఇవేమిటే బొగ్గుల్లాగ !!

మీనా — బొగ్గులా ఇవి !! బెండకాయ ముక్కలు కనపడటం లేదటే ! నలభీమ పాకాలు తయారు చేశాడు బావ! ....అయితే.........బావా...అసలు నీకు వంట చేయటం ఎల్లాగ చేతనైందీ అంటా !!

బాబు — పాకశాస్త్ర పుస్తకం ఒకటి కొన్నాను.

మీనా — అదీ సంగతి !! పుస్తకంజూచి వంటచేయటం మూలానే... ఇంత బాగా తయారైంది!!

ఈ తెల్లకాయితాల పుస్తకం పెన్సిలు ఇక్కడున్నాయేం బాబా ? ఇందులో ఏవో లెక్కలు వ్రాసుకొన్నాడే ! (చూచి పకపకబడి నవ్వి) అక్కా... అక్కా... రావాలె ఈ లెక్క చూశావా... "బీసెడు బెండకాయలకు నాలుగు తులాల ఆవాలైతే...... అర్ధశేరు నవటాక్కు ఎంత ? (మళ్ళీ విపరీతంగా నవ్వి) లెక్కలు చేస్తున్నాడే వంటకూ !! (నవ్వు తెర) అన్నీ ఇక నవ్వలేనే కాసిని మంచి నీళ్లు ఇయ్యవే జయక్కా.

జయ — బిందెలో ఉన్నట్లున్నాయి — (చెంబుతో మంచి ఇస్తుంది)

మీనా — ఉప్పు నీళ్ళేమే !

జయ — అయ్యో............

బాబు — ఇల్లాంటి పొరపాట్లు వస్తాయనే అక్కడ వ్రాసి పెట్టాను ఇవి మంచి నీళ్ళూ, ఇవి ఉప్పు నీళ్ళూ అని !

మీనా — నిజమేనే అక్కా, ఇక్కడ బిందెలకు కట్టిన అట్ట ముక్కలు చూడలేదు నీవ్రూ !! పాపం. వాటిపైన, మంచినీళ్లు ఉప్పు నీళ్లు... అని వ్రాసి పెట్టాడే !! (నవ్వు)

జయ — ఇంటినిండా అట్ట ముక్కలే !!

మీనా — తీసి పారేయవే జయక్కా లేకపోతే...... మన మెడలకు కూడా కట్టేట్టున్నాడు...జయ...మీనా... అని...

జయమ్మ కాపురం

ద్వితీయాంకము — ప్రథమరంగం

(పటాలతో అలంకరించిన గది. ఒక బల్లమీద ఊదువత్తులూ, ఫలహారాలూ, ఇంకో బల్లమీద రేడియో ఉంటాయి. గదిలో గోడను ఆనుకొని ఒక చక్కని మంచం. దానిపైన పరుపు తెల్లనిదుప్పటీ అప్పైన పూలు.

బాబు టేబిల్ ప్రక్కగా ఉన్నకుర్చీలో కూర్చుని సిగరెట్టు కాలుస్తూ మధ్యమధ్య మేడమెట్ల వైపు తొంగిచూస్తూ ఉంటాడు. మెట్లదాకా వెళ్ళిమళ్ళీ తిరిగి వస్తుంటాడు.

గోడగడియారం 9 గంటలు కొడుతుంది. గడియారం అంకెలు చూస్తూకూడా తొమ్మిది గంటలూ లెక్కపెడతాడు.

ఇంకోసారి మెట్లదాకా వెళ్ళొచ్చి ఆవలించి చిటికెలు వేస్తాడు. జయ క్రిందహాలులో, ఆడబిడ్డతోను, ఇంకెవ్వరో ఒక ఇద్దరు స్నేహితులతోనూ మాట్లాడుతూ ఉంటుంది బాబూ కాసేపు అడ్డా బొప్పైన పచారుచేసాడు నవవధువు ఎంత సేపటికీ రాదు.)

బాబు — అమ్మా కాసిని మంచినీళ్ళు కావాలే.

అత్తగారు — (జయ అత్తగారూ ఆడబిడ్డా ఒకరిమొఖంఒకరు చూచుకొని నవ్వుకొంటారు. జయ అత్తగారు అంటుంది.)

"వెళ్లవేజయ్యా, వెళ్లికాసినిమంచి నీళ్లు ఇచ్చిరా వాడికి."

జయ — మంచం క్రిందే పెట్టాంనడీ—కనపడలా ?

బాబు — (ఒక్క క్షణంఉండి). ఆఁ ఆఁ సరేలే.

మీన — బావ ఏంజేస్తున్నాడో చూచొస్తా.

జయ — నీవక్కడికి వెళ్లబోకు మీనా. బావను చదువుకోనీ. ....క్రిందటి సంవత్సరంకూడా పరీక్ష పోయింది.

మీన—పాపం పగులల్లా ఏంకష్టపడి చదువుతున్నాడే. (నవ్వుతుంది) చూస్తూనేఉన్నావు నీవుకూడా బావ గదిలోచేరి చదువు. పాపం సాయంజేస్తున్నావుకాబోలు !!

జయ —మీనా, నీవూరుకో. ఈఎండకాలం పగలుఅసలు చదువు సాగదు. ఏమన్నాచదివితే రాత్రిళ్లే !!

బాబు(కాసేపుచదువుకొని. క్రిందికివస్తాడు.)

బాబు — నిప్పుపెట్టె చూశావుటే మీనా !

మీన — అక్కయ్య పెట్టెలో ఉన్నయ్యి నిప్పుపెట్టెలు. తాళంచెవి దానిమెళ్లోఉంది.

అత్తగారు — ఓసి, భడవా ...ఎంతటక్కరుగా మాట్లాడతావే. జయా. చూచి ఇవ్వవేపాపం వాడుచదువుకోవాలె.

జయ — పెట్టెలోవి తీయటం ఎందుకూ లాంతరుపైన ఉంది అదిగో ! ! కనపడలేదండీ !

బాబు — కనపడ్డది. కనపడ్డది. (అనిముడుచుకొనివెళ్లిపోతాడు.

మీన — బావకు ఏమీ కనపడవేమే ! (ఆవలిస్తుంది

జయ — సరేకాని పడుకోపోనీకు నిద్రవస్తున్నది.

(గడియారం పదిగంటలు కొడుతుంది జయ ఆవలిస్తుంది)

అత్తగారు — పో అమ్మా వెళ్ళిపడుకో—పదైంది.

మీనా — వెళ్లవే. పాపంబావకు నిప్పుపెట్టెలూ మంచినీళ్లూ అవీ కనపడటంలేదు!! నానా అవస్థాపడుతున్నాడు. వెళ్ళి... ఏవి......ఎక్కడ...ఉన్నవీ చూపించు. (అంతానవ్వుతారు.)

రెండో రంగం

VI

(ఇందాకటి పడకటిల్లే దీపం వెలుగుతూనే ఉంటుంది బాబు పక్కపై పడుకొని కళ్ళుమూసుకొని ఆలోచిస్తుంటాడు మెట్లదగ్గరగాజులచప్పుడు కాగానే, జయవస్తున్నదని గ్రహించి, నిద్రనటిస్తుంటాడు)

జయ — (ప్రవేశించి) (స్వ) దీపం, ఆర్పేయకుండానే పడుకొన్నారే చదువుతూ చదువుతూ నిద్రపోయినట్లుంది. పుస్తకం ప్రక్కనే పడేసుంది! (అని పుస్తకం తీసి బల్లమీదపెట్టుతుంది.) పాపం, పరీక్షకోసం కష్టపడి చదువుతున్నారు (అనితనలోతాను నవ్వుకొంటుంది) (ఈమాట వినేసరికి బాబూకు నవ్వొస్తుంది తానెంతకష్టపడి చదువుతున్నదీ. ఆతనికి తెలుసునామె అందుకని నవ్వుకుంటాడు. జయ దీపం ఆర్పేస్తుంది)

బాబు — దీపం వెయ్యి.

జయ — (ఘక్కున నవ్వి) అయితే మేలుకొనే ఉన్నారా?

బాబు — చదివి చదివి ఇప్పుడే కళ్ళుమూశాను. నువ్వెప్పుడొచ్చావు?

జయ — మీరు దొంగ నిద్రపోవటం ప్రారంభించటంతోనే వచ్చాను.

బాబు — అదిసరే. దీపం వెయ్యమనలేదూ.

జయ — ఎందు కండీ. నిద్రపోరూ? పాపం కష్టపడి చదివారా మొ! (వెక్కిరింతగా)

బాబు — కాదు. కాదు నీతో కొన్ని ముఖ్యవిషయాలు మాట్లాడాలె. (జయదీపం వేస్తుంది. ఇద్దరూ చెరో కుర్చీమీద కూర్చుంటారు. బాబూ జయవంక చూస్తాడు)

జయ — ఏందుకలాదీపం వెయ్యమన్నారూ! చెప్పండి తొందరగా. నాకు నిద్రవస్తున్నది. వెళ్ళి పడుకోవాలె.

బాబు — పడుకుందువుగాని ఉండు.

జయ — ఎందుకండీ?

బాబు — అది గాదు ఈ ఎలక్ట్రిక్ లైట్లో నిన్ను కాసేపు చూడనియ్యి.

జయ — పగలంతా చూస్తునే ఉంటిరి గదండీ. చదువుకూడా మానేసి

బాబు — అదివేరు రాత్రి లైట్లో అదో విధంగా ఉంటావు...నీ ఇల్లు బంగారంగానూ అల్లా నవ్వుతావేం

జయ — (ఒక్కక్షణం అయిన తరువాత) చూశారుగా!

నేను పడుకుంటూ—మీకేం ఆనలోకి తేశ్వరుడులాగ అల్లాగ చూస్తునేఉంటారు (అంటూదీపం ఆర్పేస్తుంది తనగదిలోకి వెళ్ళ బోతుంది)

బాబు — (లైటువేసి) జయా. జయా. ఒక్కమాట. మరి అల్లాగ మూర్ఖంగా వెడితే గాదు.

జయ — ఏమిటి చెప్పండి.

బాబు — కూర్చొ చెప్తా.

జయ — ఆ చెప్పండి.

బాబు — మరీ...ఇప్పుడు పొద్దుపోయిన మాటనిజమే నీకు నిద్రవస్తూండవచ్చు. ఆమాట నేను కాదనను కాని......

జయ — ఏమిటండీ...ఇదంతా

బాబు — వినాలె అల్లా తొందరపడితేకాదు

జయ — వింటాను. చెప్పండి.

బాబు — నేను చెప్పేది చాలా ముఖ్యమైన విషయం అంటే మామూలు విషయంకాదు. (అంటూకుర్చీ జయమ్మ కుర్చీ వైపుకు జరుపుతాడు) అయిందా?

జయ — ఏమిటి అయింది!

బాబు — విషయం మామూలు విషయం కాదు.

జయ — (జయ కుర్చీకొంచెం బాబు వైపుకు లాక్కుని శ్రద్ధగా వింటానికి తయారవుతుంది) — ఊఁ

బాబు — అంటే చాలా ముఖ్యమైన విషయమన్న మాట ఇప్పుడు చూశావా (కుర్చీ కొంచెం ముందుకు జరుపు

కొని) ఒక్కొక్క విషయం ఎల్లా అయినా ఫరవాలేదు కొన్ని కొన్ని విషయాలుంటవి...అవి...ఇంకోలాగ అనుకుంటానికి వీల్లేను. అవునంటావా ?

జయ — అవును.

బాబు — అవునా మరి నీతో...ఇప్పుడు ఒక్క ముఖ్యమైన విషయాన్ని గురించి మాట్లాడాలి. చాలా గొప్పవిషయమన్న మాట.

జయ — ఉఁహూఁ. చెప్పండి.

బాబు — తొందరపడితే ఎల్లాగ. ఇదే మన్నా మామూలు విషయమా. చప్పున చెప్పేయటానికీ ? ఏమిటంటే (గొంతు సవరించుకొని — కుర్చీ ఇంకా ముందుకు లాక్కొని) మన ఇద్దరికీ సంబంధించిన దనమాట.

జయ — అల్లాగే...ఊఁ

బాబు — మీన నిద్ర పోయిందా — ఇక్కడెక్కడన్నా ఉందా ?

జయ — లేదులెండి......చెప్పండి.

బాబు — అంటే ఎవరూ వినకూడదు. చాలా ముఖ్యమైన విషయమని చెప్పాను కానూ. మరోటి మరోటి అయితే ఎలాగయినా ఫరవాలేదు. ఇప్పుడు ఈ విషయంలో అటూ ఇటూ అయిందా అంటే; పీకలు తెగిపోతయ్యి.

జయ — ఏమిటండీ అంత గొప్ప విషయం. (ఆదుర్దాగా మరికొంచెం ముందుకొస్తుంది)

బాబు — గొప్పా అని మెల్లగా అంటూ వేమిటి ? కొంప లు ఎగిరి పోతయ్యి అన్నమాట — యుద్ధాలు— ఘోర యుద్ధాలు జరుగుతాయి — జరిగినాయి కూడా చాలా గొప్ప విషయంలే ! — (మాటలు నొక్కి అంటాడు)

జయ — (నవ్వు ఆపుకొని) నిజమే. నిజమే.

బాబు — తెలిసిందా...చాలా గొప్ప విషయమన్న మాట ఊఁ...పీకలు తెగి పోయే విషయం అన్నమాట

జయ — అఁహా — (ఆశ్చర్యపోతుంది)

బాబు — మరో విషయం అయితే నేను అసలు పట్టించు కోను

జయ — అవును. నేను చూస్తునే ఉన్నా

బాబు — ఇల్లాంటి విషయం. అంటే కొంపలు ఎగిరి పోయే విషయం చూశావా మనం జాగ్రత్తగా ఉండాలె. ముఖ్యమైన విషయం. తెలిసిందా ?

జయ — తెలిసింది. ——— తెలిసింది. (నవ్వుతుంది.)

బాబు — అసలు విషయం చెప్పనీ ...... (కొద్దిగా నవ్వుతాడు)

జయ — తెలిసిందిగా......(పెద్దగా నవ్వుతుంది)

బాబు — చాలా గొప్ప విషయం. ముఖ్యమైన విషయం. అని బాబు నవ్వు ఆపుకో లేక నవ్వుతాడు జయా నవ్వుతుంది. ఒకర్ని జూచి ఒకరు నవ్వుతారు. జయ నవ్వు ఆపుకొంటుంది. బాబు నవ్వు ఆపుకొంటాడు. మళ్ళీ నవ్వు బద్దలై వస్తుంది.

తెరలు తెరలుగా వచ్చేనవ్వును ఆపుకొంటూ, నవ్వుకొంటారు. ఒకర్ని చూచి ఒకరు నవ్వుతారు. ఇల్లాగ పది నిమిషాలు గడుస్తుంది. చివరకు ఇంతకూ ఆ ముఖ్యమైన విషయం ఏమిటంటే — చాలా గొప్ప విషయం. అని విరగబడి నవ్వుతాడు బాబు ఆమె నవ్వుతుంది.

తెర

మూడో రంగం

VII

(పంతులు : 54 ఏండ్ల వయస్సు కాని చూపులకు ఇంకా ఎక్కువ వయస్సు కల వాడిలాగా ఉంటాడు బాబూ, ఆయనకు ఒక్కడే కుమార్డు. బాబూ మీాద తండ్రికి అమిత ప్రేమ పంతులూ, మణమ్మగారూ కూడా కొడుకునూ కోడల్ని గారాబంగా చూచుకొంటారు)

పంతులు — మీానా, మీా అక్కయ్యను ఓ సారి ఇల్లాపిలు

ప్ర. జయ. మీాన.

పంతులు — జయమ్మా, నీవు స్కూలుఫైనల్ క్లాసు దాకా చదివావు కాదూ ?

జయ — లేదండీ.

మీాన — అయినా పరీక్షకు పంపితే తప్పకుండా ప్యాసు అవుతుందండీ మామయ్యా :

పంతులు — అయితే జయమ్మ ఈల్లీ, నాకు విద్యావంతులైన స్త్రీలను చూస్తే ఎక్కువ గౌరవం. నాపిల్లలూ......... నా కోడలూ విద్యావంతులై ఉండాలని నేను పెద్ద కోరిక పెట్టుకొన్నాను. స్త్రీలకు విద్య చెప్పించండి అని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తుంటాను. కాని నా ఇంట్లోనే నా కోడలు, పరీక్షలేవీ ప్యాసు కాకుండా, ఉండీ, విద్యావంతురాలు కాదు అనిపించు కోటం నాకు ఏమి బాగుండలేదు. పరీక్షలు ప్యాసు కాకపోతే ఏం అని నీవు అంటే అనవచ్చు. అదివేరే విషయం కాని నీవుస్కూలు ఫైనల్ ప్యాసు అయి ప్రైవేటుగా అయినా సరే బియ్యే ప్యాసు కావాలని నాకోరిక. మరి ఏమంటావూ?

జయ — మరి ఎల్లాగండి. నేను స్కూలుఫైనల్ పరీక్షకు ఒక సారైనా వెళ్ళలేదు.

పంతులు — నిన్ను మెట్రిక్యులేషన్ పరీక్షకు పంపుతాను. ఇవిగో పుస్తకాలన్నీ కొని తెచ్చాను. నీవు తెలివిగల దానివని నాకు తెలుసు. కష్టపడి చదువు.

మీనా — కష్టపడి చదివితే...తప్పక ప్యాసు అవుతుంది. ఫస్టుక్లాసులో ప్యాసు అవుతుంది మామయ్యా వస్తే మెడల్ కూడా రావచ్చు.

పంతులు — అంత కంటే సంతోషం ఏముందమ్మా జయమ్మా...ఈ రోజునుంచీ నీవు చదువు. ఏదైనా తెలియక పోతే నన్ను అడుగు. ఆ...

మీనా — మీరు ఎప్పుడూ ఇంట్లో ఉండరుగా ! అందుకని

బావ నడుగుతుంది లెండి! ఏం జయక్కా. బావదగ్గిర చెప్పించుకో ఏం ?

పంతులు — పోనీ అల్లాగే కానీ దాని కేం. కానీ ఇంకోటి. వాడూ క్రిందటిసంవత్సరం బి. ఎ. తప్పాడు. పోనీలే, తప్పితే తప్పాడు అందుకుకాదు. ఈసంవత్సరమైనా ప్యాసుకావాలె. చదువుతున్నాడనుకోంటూ. కాస్త వాడ్ని కనిపెట్టిచూస్తుండు బాగాచదువుకోమనిచెప్పు.

మీనా — (నవ్వుతుంది)

పంతులు — ఏమే మీనా ఎందుకు నవ్వుతావ్రా ?

మీనా — ఏంలేదు మామయ్యా బావ బియ్యేను అక్కయ్య మెట్రిక్యులేషన్నూ ఒకేసారి ప్యాసుఅయితే ...(నవ్వుతుంది) చాలాతమాషాగా ఉంటుంది మామయ్యా ఇందులో మెడల్ ఎవ్వరికొస్తుందా అనినవ్వుతున్నాను.

పంతులు — ఎవరికైనా రావచ్చు.

మీనా — ఎవరికొచ్చినా మనకు సంతోషమేగా మామయ్యా నాఉద్దేశంలో అక్కయ్యే మెడలు సంపాదిస్తుంది.

పంతులు — సరే. అమ్మాయీ, నాకోరిక ...ఊరికే పోనియ్యకు. నీవుతప్పకుండా మెడలుకోసమే ప్రయత్నంచెయ్యి.

మీనా — అక్కయ్యా. నీకు మెడల్ వచ్చిందాకా నేనిక్కడేఉంటా. మెడల్ చూచిగాని వెళ్లను.

నాలుగో రంగం

(రాత్రి 9 గంటలు. మామూలు పడకటిల్లు జయ. బాబు. ఉంటారు)

జయ — అల్లాగ అన్నారు మామగారు ఇక మీ ఇష్టం.

బాబు — మంచినూ పేగా తప్పకుండా నేనుకష్టపడి చదువుతా నీవంటి యోగ్యురాలైన భార్య చెప్తూఉంటే ఎవరువినరు.

జయ — మీరు తప్పకుండా ప్యాసుఅవుతారు.

బాబు — నీవుకూడా కష్టపడిచదువు నాన్న కోరిక చెల్లించాలె

జయ — అదే ఎంచుస్తున్నా. ఎట్లాగయినా మెడల్ సంపాదించి మామగారిని సంతోష పెట్టాలని.

బాబు — నేను. నిజంగా ప్యాసు అవుతాను జయా మనం ఇద్దరం కూడా ఒకేసారి ప్యాసుకావాలె

జయ — నాకోరికా అదే. నేను మెడల్ సంపాయిస్తే కనకదుర్గమ్మకు వంద కొబ్బరికాయలు కొడతాను. పానకాలరాయడికి వందబిందెల పానకంకూడా చేయిస్తాను.

బాబు — అంతే. అంతే.

జయ — నేను ప్యాసుఅయి మెడల్ సంపాదిస్తానా. ఇంక నాకు ఏకోరికా ఉండదండీ.

బాబు — ఇద్దరం ఒకసారే తప్పక ప్యాసు అవుతాము. రేపటి నుండే చదువుకు ప్రారంభం నీవుహాల్లో కూర్చో. నేను గదిలో కూర్చుంటాను. తెలిసిందా.

జయ — సరే. అల్లాగే.

జయమ్మ కాపురం

తృతీయాంకము — మొదటిరంగము

(పగలు ఎనిమిదిగంటలు కాఫీతాగి బాబూ చదువుకొంటూ ఉంటాడు పుస్తకాలన్నీ చక్కగాసర్ది పెట్టుకొని దీక్షగాచదవాలన్న ఉద్దేశాన్ని. నిశ్చయాన్ని పుస్తకాలుసర్దటంలో స్పష్టంగాకనపరుస్తాడు. పుస్తకాన్నిచూస్తూ కుర్చీలోకూర్చుంటాడు.)

మీనా (పాడుతూప్రవేశము)

బావా

బాబు — ఎందుకే మీనా ?

మీనా — ఎబ్బే ఏంలేదు. బావా కుర్చీలోనుంచి పడతావేమో. పోనీ ఆమంచంమీద కాసేపు. పడుకోరాదూ బొత్తిగా తూలిపోతున్నావు.

(వళ్లువిరుచుకొని ఆవలించి) అల్లాగా రాత్రంతా నిద్ర పట్టలేదుమీనా

మీనా — అవునవును అక్కయ్య అల్లాగే ఉంది. పాపం మెడల్ కోసం ప్రయత్నిస్తున్నారామె — (నవ్వుగా)

బాబు — (కొద్దిగా నవ్వి) అంతే — అంతే — అక్కయ్య

ఏంజేస్తున్నదీ ? (నిద్రమత్తుగా చూస్తూ)

మీనా —— హిస్టరీ పుస్తకాన్ని ముద్దెట్టు కొంటున్నది. (వెక్కిరింతగా)

బాబు —— పరీక్ష ఇంకా ఎన్నాళ్ళో లేదు. ఇల్లాగ అయితే లాభం లేదు. (మత్తుగా ఉండి మాట్లాడినట్లు) ఒకసారి ఇల్లా పంపించు, మీ అక్కయ్యను గట్టిగా కోప్పడాలె.

మీనా —— వద్దు బావా. నీవే కోప్పడితే...ఎట్లా ఈసారికి క్షమించు...

బాబు —— సరే ... క్షమించానని చెప్పు – గట్టిగా) చదువుకోమను. (అని తాను వెళ్ళి పరుపుపైన పడుకొంటాడు)

మీనా —— అల్లాగే – (అని వెక్కిరింతగాఅని వెళ్లుతుంది)

జయుక్కా — ఈతఫాకు నిన్ను క్షమించాను బావ.

జయ —— ఎందుకే.

మీనా —— చదవటం లేదుగా.

జయ —— అఁహా...అందుకా – (నిద్రమత్తుగా)

మీనా —— మరినీవు ఈ సంవత్సరం మెడల్ సంపాదించక పోతే ఊరుకోట్ట !!

జయ —— (బాగా నిద్రమత్తుగా ఉండి కుర్చీలో నుంచిలేచి పరుపుపైన పడుకొని) అందుకనే...........

బాబు —— (ఒక్కక్షణం అయినతరువాత బాబూ ఉలిక్కి పడిలేచి పుస్తకం తెరచి ఒకనిమిషం చదివి) – జయా

జయ —— (ఉలిక్కిపడి లేచి). ఆ – ఎందుకూ (మీనా

జయ గదిలో ఉంది. అక్క ఉలిక్కిపడి లేవటం చూచి నవ్వు తుంది)

బాబు — జయా ఒక్కసారి ఇల్లా వస్తావూ.

జయ — ఎందుకూ ?

బాబు — ఒక్కసారి రావాలె.

జయ — ఊహూ.

బాబు — కాదు. పనుంది.

జయ — వీల్లేదండీ. చదువుకొంటున్నా — (నవ్వుకొం టుంది).

బాబు — ఇప్పుడే వెళ్ళచ్చు.

జయ — ఎందుకూ ?

బాబు — ఎందుకా ... ఎందుకంటే ...... మరి ... మాటావు ఎందుకు చెప్తా ? వెధవమతి మరుపు. చదువు కోవాలె. అందుకని ఒక్కసారి ఇల్లా రమ్మంటున్నా.

జయ — (పెద్దగా నవ్వి) — చదువుకొనే దానికి చే సెందుకూ. నాను. చదువు కోవాలె. (పుస్తకం తెరిచి చూస్తుంటుంది)

బాబు — అదిగాదు జయా ... చదువు సాగకుండా ఎక్కడో కాకి గోలచేస్తున్నది. కాస్తవచ్చి తోలేసెయ్యి.

(వెళ్ళటానికి — లేస్తుంది. మీనా అక్కను కుర్చీలో కూర్చోబెట్టి, ఆగదిలో నుంచే హూష్— హూష్— అంటుంది. అవి జయ మీనలు నవ్వుతారు. జయా, మీనా,

బాబు గదిలోకి నవ్వుకుంటూ వెడతాడు. బాబూ కూర్చుని, ఉంటాడు. చేతిలో పుస్తకం ఉంటుంది).

మీనా — బావా, పోయిందా కాకి ? పాపం చదువుకోనీ కుండా గోలచేసిందా ! కాకిగోల ! — కాకిగోల ! ఏంచదువు సాగుతుంది పాపం ! (అంటూ తలనిమురుతుంది)

బాబు — కాకిపోయే ఉంటుంది. కాని రెండు చిలకలు కిచకిచ లాడుతున్నాయి. చూశావా ?

మీనా — నీవు సరిగ్గా చూడలేదు. ఒకగోరంకి కూడా ఉంది

(అని తుర్రున పారిపోతుంది).

(జయా, బాబూలు ఒకర్నొకరు జూచి ఒకరు నవ్వుకొంటారు),

X

రెండో రంగం

(మామూలు పడకగదికి ముందున్న హాలు. జయ, బాబు, ఎదురు బొదురగా కూర్చుని మాట్లాడుతూ ఉంటారు. ఊదు వత్తులు వెలుగుతూ ఉన్నాయి. ఆ వైపున తెల్లని పక్క దంపతులను ఆహ్వానిస్తూ ఉంటుంది. మీనా పాడుకుంటూవచ్చి, దూరంగా ఏదో సర్దుతూ ఉంటుంది. రాత్రిసమయము.)

జయ — మీరు బొత్తుగా చదవటం లేదు.

బాబు — మాట్లాడదు.

మీనా — పాపం చదువుతునే ఉన్నాడే ! రాత్రంతా

చదవటం మూలాన చూచాయగా ప్రొద్దున పాపం చదవలేక పోయినాడు. అంతేకాని రాత్రిళ్లు బాగా చదువుతున్నాడు.

జయ — అవునవును. (అని నవ్వుతుంది మూతి విరుస్తూ)

మీన — అవునుగాని బావా ఇవ్వాళ రాత్రి చాలా సేపు చదవాలె నీవు. నీకోసం టీ కూడా చేశాను. పుచ్చుకొని మేలుకొని కష్టపడి చదువు. తెలిసిందా ?

(అని వెళ్ళి టీ తెచ్చి మూడు కప్పుల్లోనూ పోస్తుంది. మీన ముందుగా ఒక గుక్కెడు త్రాగి) బావా పంచదార కొంచెం తక్కువ అనుకొంటా ?

జయ — కొంచెం తక్కువగానే ఉంది.

మీన — ఇంకొంచెం వెయ్యనా బావా ?

బాబు — (నవ్వుతూ) – అక్కర్లేదు మీనా – When you are beside me, I want no sugar in my tea– (అని బుగ్గ గిల్లుతాడు.)

మీన — చూడవే అక్కయ్యా ?

జయ — ఏం జేశారే ?

మీన — బుగ్గ గిల్లుతున్నాడే !

జయ — బుగ్గ గిల్లుతారుటండీ...(గిల్లు అనేమాట నొక్కి పలుకుతుంది)

బాబు — Excuse me మీన బుగ్గలు గిల్లకూడదు. అవి, అంటే ఇంత చక్కని గులాబి పువ్వులవంటి బుగ్గలు, గిల్లబడేందుకు ఏర్పడ్డవి కావు, అవి ఎందుకు ఏర్పడ్డయ్యా అంటే

— (ముద్దెట్టుకొని) — అందుకూ.

మీనా — ఓహో, (అని మూతి ముక్కు తిప్పి కోపం నటిస్తుంది)

జయ — ఏం, పని అండీ అది.

బాబు — ఏం? ఏం?

జయ — మా చెల్లెల్ని ముద్దెట్టుకోవచ్చా!

బాబు — మనసులో మనసు లేను జయా. ఏమిటో మీ చెల్లెలను కోలేదు!!

మీనా — ఇదెప్పటినుంచే అక్కా!

జయ — మతి లేదే మీ బావకు. చదువు ఎక్కువైంది.

బాబు — ఇక నేను చదువుకోవాలె.— (అని బల్లదగ్గర కెడ తాడు — (సీరియస్‌గా) మీనా ఆవలిస్తుంది.)

జయ. — మీనా నీవు పడు కోతల్లీ

మీనా వెడుతుంది

వెడుతూ — మామయ్యా అడిగితే — బావ చదువు కొంటన్నా డని చెపతుంది.

(బాబు ఒక్క క్షణం గట్టిగా చదివి) — అయితే జయా?

జయ —(హాలులో మంచంపై పడుకొని) ఆ. — మీరు చదువు కోండి. మామగారు మిమ్మల్ని నాకు ఒప్పచెప్పారు. మిమ్మను చదివించే బాధ్యత నాది. మీరు చదవక జయా, జయా అని పిలిస్తే నేను పలకను. కష్టపడి చదవండి నామాట విని. మీ కేం మీరు బాగానే ఉంటారు అంతా నన్నంటారు.

పెళ్ళాంవస్తే చదువుపని సాగుతుంది అని. నేను మాటలు పడను బాబూ! మీరు నన్ను పిలవవకండి. ఇదే చెపటం బాగా చదువు కోండి. (అని సీరియస్ గా చెప్పి వెళ్ళిహాల్లో మంచంపైన పడు కుంటుంది బాబు ఈ మాటలన్నీ మొదలకుండా వింటాడు. సూ్కలు కుర్రాడులాగ)

బాబు — నిజం. నువ్వన్నమాటమువ్మా్మటికీనిజం ఇదిగో ఇప్పుడే ప్రారంభిస్తున్నాను. చదువుతాను. కష్టపడి చదువుతాను నిన్నుపిలవను. ఒక వేళ పిల్చినానీవు పలకకు. సరేనా ! (అని తన గదిలోకిపోయి చదువు ప్రారంభిస్తాడు. ఆగదిలోనుంచి హాల్లోకి పోయ్యే ద్వారం తెరిచేఉంటుంది. జయ పడుకొని గమ నిస్తూఉంటుంది)

మూడో రంగం

ఇంచాకటి పడకగది. తెరఎత్తేసరికి బాబూమంచంమీద పడుకొని చదవు కొంటూఉంటాడు.

బాబు — (లేచి) ఏంచదవాలో తెలియటంలేదు. అన్నీ వచ్చినట్లే ఉన్నయి. మళ్ళీ ఏంరాదు.

అని జయవంక చూస్తాడు. తలదువ్వుకొని హాజలైన్ పోస్నరా సుకొంటాడు. మీసాలుదువ్వుకొని సిగరెట్టు వెలిగించుకొని అద్దం లోచూసు కొంటాడు. అది జనవరి 15వతారీఖు. ఏప్రియల్ 8 వ కు ఏవారం అయిందో కాలెండరులో చూస్తాడు "8 వ తారీఖు మంచి రోజేమో కను క్కోవాలె" అనుకొని జయ మంచందగ్గర

కెళ్ళి ఒక్క నిమిషం నుంచుని ఆలోచిస్తాడు. మళ్ళీ అద్దం ముందుకొచ్చి, చూసు కొంటాడు. మళ్ళీ జయ దగ్గర కెళ్ళి లేపటానికి సిద్ధం అవుతాడు. వంగుతాడు. ముద్దు పెట్టుకోపోతాడు.

చప్పున నిరారున నిలబడి విశ్వామిత్రుడు మేనకను నిరాకరించే పోజులో చెయ్యిపెట్టి ఒక్క నిమిషం ఉండి తిరిగి అద్దం దగ్గరకు పోతాడు. జయ ఈ అవస్థ అంతా చూస్తు నేఉంది చివరకు లేచి వస్తుంది)

జయ. — మీపనులన్నీ చూస్తునే ఉన్నా రావటం - ఒంగటం - వెళ్లటం మళ్ళీ రావటం అన్నీ చూస్తునే ఉన్నా — ఏం బాగుండలేదు. చదువుబొత్తిగా పూనేశాడు.

బాబు — కుర్చీలో కూర్చుని తలొంచుకొని మాట్లాడడు

జయ — మీకే చెపటం — వినపడుతున్నదా!

(బాబు మాట్లాడడు. జయ, బాబు గడ్డాన్ని మునివేళ్లతో నెడుతుంది) మిమ్మల్నే మిమ్మల్నేనండీ — చదువు బొత్తిగామానేశారంటున్నా.

బాబూ — అంటున్నావు వింటు నేఉన్నా ఏంజెయ్యమంటావూ !

జయ — ఏంజెయ్యమంటున్నానో ఇంకా తెలియలా కష్టపడి... బాగా ...చదువుకోమంటా లేకపోతే తప్పుతారు

బాబు — (కసతోడమీదలాగి కొట్టుకొని) — చదవరా ఇవ్వాళనుంచి అయినా చదువు. లేకపోతే ష్యూరుగా తప్పుతావు. (అని తనకుతాను చెప్పుకొంటాడు.)

జయ — మీ కేమన్నా వెఱ్రిఎత్తలేదుగద

బాబు —(నవ్వుతూ) వెఱ్రి ఎత్త లేదుగాని ...

జయ — కానీ......

బాబు — కాని......అంటే వెఱ్రిఎత్తటంకాదూ. ఏదో పిచ్చి పిచ్చి గాఉంది —

జయ — దాని పేరే. అది. — (విరగబడినవ్వుతుంది) మీ రు ఇల్లాగపిచ్చి చేష్టలు చేస్తే నేనూరుకోను. నేనుచూస్తునేఉ న్నా మీరు రావటం — సంగటం వెళ్లటం — మళ్ళీరావటం ఇదేనా ఏమిటిచదువు !! నాకెందుకూ నేను మామగారితో చెపుతాను. (బాబు దీక్షగా చదువుతున్న వాడిలాగ కుర్చీలో కూర్చుని పుస్తకం తెరిచి ముఖం ముందు పెట్టుకుంటాడు ... జయ క్రిందకి వెళ్ళిపోతుంది మేడమెట్లు తలుపు తెరచి ఉండటంచూచి పంతులు మెల్లగా మేడమెట్లు ఎక్కివస్తాడు దూరంగా నుంచుని చూచి కొడుకు చదువు కొంటున్నందులకు సంతోషించి క్రిందికి దిగే సరికి జయ ఒకచేత్తో మంచినీళ్ల చెంబూ, మరొక చేత్తో ఫలహారపు పళ్లెమూ పట్టుకొని వస్తూ ఎందురవుతుంది)

పంతులు — అయితే, జయా, ఇంత పొద్దు పోయినదాకా ఇక్కడే ఉన్నావా. అబ్బాయి పాపం చదువు కొంటున్నట్లుంది ఆటే పొద్దు పోయిందాకా చదవటమూ మంచిదికాదు. వాడు మరీపిచ్చినబడతాడేమో. నీవు కాస్త కనిపెట్టి ఉండమ్మా వెళ్లు. (అనిచెప్పి క్రింద హాల్లోపడుకొంటానికి వెళ్లిపోతాడు)

జయ — అల్లాగేనండి మహాయయ్యా—(అని అతను వెళ్లిపోయినాడా లేదా అని చూచి పెద్దగా) ఏమనుండోయ్ ఏ చదువండీ ! మరీ ఒకటే చదువా? అదేపిచ్చిన పడగూడదని మామగారు కూడా అన్నారు. ఇక పడుకోండి — (అని విరగబడి నవ్వుతుంది)

నా లు గో రం గం

(ఇంకోరోజు రాత్రి. అదే పడకటిల్లు — అలంకారాలూ అవీ మామూలుపద్ధతినే ఉంటాయి) బాబు పుస్తకం తెరిచి ముందు పెట్టుకొంటాడు- గదిబయట హాలులో జయ పడుకొని వుంటుంది.

బాబు — గాలి జోరుగా వీస్తున్నది. కాస్త కిటికీతలుపులు వేసి వెళ్ళు జయా.

జయ — కిటికీ తలుపులు వేయటానికి నేను రావాలటండీ మీరు వేసుకోందురూ.

బాబు — అవునులే— నిన్ను లేపటం ఎందుకూ ? చదువుకొని పడుకొంటానుగాని నీవు మేలుకోక నిద్రపో.

జయ — అల్లాగే.

బాబు — మీరు పడుకోండా ?

జయ — ఆ అది తొమ్మిది గంటలకే పడుకోండి.

బాబు — అవా. (ఒక్క క్షణం ఉండి) అయితే—

జయ — అయితేలేదు. గియితేలేదు మీరుచదువుకోండి.

బాబు — చదువుకోనూ మరి చదువుకోకపోతే తప్పుతాను. తప్పితే నాన్నకు కోపం వస్తుంది. తప్పకుండా చదువుకొంటా—(అని పుస్తకం ముందుపెట్టుకొని దీక్షగా చదువుతుంటాడు వదోనిమిషం అయింతరువాత) — జయా నీవేంచదివినట్లుకనపడవేం ?

జయ — నా చదువు మీకేం కనపడుతుంది.

బాబు — నాన్నగారి కోరిక సంగతి ఏంజేశావు ?

జయ — నేను మీ మోస్తరుగా దండోయ్—చదువేమిటి అసలునేను మెడలకోసమే ప్రయత్నము చేస్తున్నాను మామగారి మనస్సు సంతోషిస్తుంది. చూడండి. నామాట అబద్ధమవుతుందేమో

బాబు — చూద్దాం- చూద్దాం- (మళ్ళీ పుస్తకం చూస్తూ రెండు నిమిషాలు గడుపుతాడు) జయా.

జయ — అబ్బ ఎందుకండీ—అంతులేదా గద మీ పిలుపులకు !!!

బాబు — అదికాదు. శాలువ నాదగ్గరపెట్టావా ?

జయ — తలదక్కనే పెట్టా-- అయినా ఉడకపోస్తుంటే శాలువమాట ఎందుకుచెప్పండి. ఇక మాట్లాడించకండి. నేను తెల్లవారుఝామున లేచి చదువుకోవాలె.

బాబు — సరే —సరే—ఎబ్బేనాకేంపని ఇకమాట్లాడించటానికీ !— (మళ్ళీ రెండు నిమిషాల వ్యవధి.) జయా ?

జయ — అబ్బ ఎంత కంఠః. ఇదేనా చదువూ ?

బాబు — ఒక నిద్ర పోయిలేచావు. నేను చదువుతునే ఉన్నాను. అయితే మంచినీళ్లు ఎక్కడపెట్టినట్టూ ?

జయ — ఏమో నాకు తెలియదు. మీ ప్రశ్నలకు నేను జవాబు చెప్పనూ లేనూ. చెప్పను.

బాబు — చెప్పాలె. చెప్పకపోతే ఎట్లా తెలుస్తుంది.

జయ — అవసరం వచ్చినప్పుడు ఎవరూ చెప్పకుండానే తెలుస్తాయి. అసలు నాదగ్గరుంది లెంపి పోర పాటంతా ? నేను ఇక్కడికి రాకుండా ఉంటే మీచదువు బాగాసాగుతుంది.

బాబు — నీవు రాకపోతే అసలే చదువుసాగదు. నీవుఇక్కడ ఉండి ఏం కావాలంటే అది ఇస్తూ ఉంటేనే ఏమన్నా చదువు సాగటం. అయినా నాన్నగారు ఏంజెప్పారు. ఇక్కడుండి కనిపెట్టి చూస్తుండమన్లేదూ.

జయ — అందుకనే. మామగారు చెప్పినమాట వినకపోతే మహాపాపమనే నేను ఇక్కడ ఉంటున్నాను—

బాబు— మామ గారి ఆజ్ఞను శిరసావహించటమూ, భర్తకు అన్ని విధాలా విధేయత చూపటమూ అను ఈ రెండు పనులూకూడా పుణ్య కార్యాలు సుమా జయా

జయ — అయితే మీకు చదువుసాగటం ఎల్లాగో నాకు తెలియటం లేదు.

బాబు — ఇప్పుడు కొంత వరకు బాగానే సాగుతున్నది.

ఇంకా ఎక్కువగా సాగుతుంది కూడా నేను కొంచెం మనస్సు దిట్ట పరుచుకొంటే.

జయ — అదే, అదే నేనటం కాస్త ఆపని చేయండి. మనస్సు గట్టిచేసుకోమనే నేనటం.

బాబు — చేసుకొంటాను — అంటున్నానుగా.

జయ — చేసుకొంటాను అంటానికేం — అంటూనే ఉంటారు. నిబ్బరం ఏదీ ?

బాబూ — అయితే ఇప్పుడే మనస్సు గట్టి చేసుకోమంటావా.

జయ — ఆ

బాబు — అల్లాగే. మనసా నాదుమాట వినుమా. మర్యాద కాపాడుమా...(స్వ) యౌవనం పాలపొంగు లాంటిది. క్షణభంగురం. గడుస్తున్న కాలం తిరిగి పోతుంది. మిసమిస లాడుతూ ఉన్న ఈ శరీరం ముడతలు పడుతుంది — (అని, ఆగి బాబు జయవంక చూస్తాడు) (జయ నవ్వుతుంది) ముత్యాల్లా కోవలాగున్న ఆ పలువరుస ఎడమిచ్చి చివరకు రాలిపోతుంది.

(జయ నవ్వి ఆశ్చర్యంగా చూస్తుంది) తళతళ లాడుతూ ఉన్న ఆ కళ్ళు ఎప్పుడో ఒకసారి తేజోవిహీనం కాక మానవు.

కాబట్టి ఓ మనసా. పిచ్చి ఊహలను కోరికలను పెట్టుకోకు. కామమా నను విడిపొమ్ము. మోహమా నీకును నాకును ఋణము తీరినది. ఇంద్రియనిగ్రహశక్తీ ఇక నిన్నునే నారాధింతును. శాంతమా నా హృదయ పీఠమును అలంకరింపుము.

తమసో—మా—జ్యోతిర్గమయ

అని ప్రార్థనచేసి—కళ్ళు నలుపుకొని తెరిచి చూస్తాడు సీరియస్‌గా జయవంక.

జయ — అబ్బ ఏమి వేళాకోళం అండీ.

బాబు — వేళాకోళం కాదు మనస్సు గట్టి చేసుకోమంటే చేసుకొన్నాను. ఇక చూశావా గుండె చాలా నిబ్బరంగా ఉంటుంది. గట్టిగా ఉంటుంది ! అంటే ఇంద్రియనిగ్రహ మన్న మాట !

జయ — అయితే సరే. నే వెళ్ళుతా. (వెళ్ళబోతుంది)

బాబు — (ఆమెను కూర్చోబెట్టి) వెళ్లుదువుగానిలే ఉండు సంగతంతా విను. ఇప్పుడు చాలా గొప్పవని అయిపోయిందన మాట ! నిగ్రహం సంపాదించాను. !!

జయ — సరే—(అని మళ్ళీ వెళ్లుబోతుంది)

బాబు — (మళ్ళీ బుజాలు పట్టి కూర్చో పెట్టి) ఏమిటో ! మనస్సు ఎల్లా చెపితే అల్లా వింటుంది. చదువుకొనే వాడికి ఈ మాత్రం గుండె నిబ్బరం ఉండొద్దూ ? ఏమంటావు ?

జయ — (మళ్ళీ ఇంకోసారి లేస్తుంది) ఉండాలండి తప్పక ఉండాలె. ఇక నన్ను వెళ్లనివ్వండి.

బాబు — (మళ్ళీ కూర్చోబెట్టి) — నీవు చెప్పినట్లు నే విన్నాను. చూశావా. మనస్సుకు బుద్ధి చెప్పుకున్నా గుండె నిబ్బరం కలిగింది ! చూడు ఇంకా (అని ఆమె దగ్గరకెళ్ళి నిల బడు తాడు — ఆమె మాట్లాడక నవ్వుతుంది) — చూడు

మరి. గుండె ఎంతనిబ్బరంగా ఉందో — (అని ఆమె చెయ్యి పట్టుకొని తన గుండెపై ఆనించుకొంటాడు! — నవ్వుతాడు)

జయ — నిజమే! అబ్బ...ఎంత ఘట్టిగుండె అయిందండీ నిమిషంలోకి — !! — (వేళాకోళంగా ఆశ్చర్యంగా) అంటుంది — గుండె అంతా తడివి చూచి జయ — మహా ఎక్కువగా ఆశ్చర్యపోయినట్లు నటిస్తుంది. మళ్ళీ మళ్ళీ ఎంత ఘట్టి గుండె అయిందండీ నిమిషంలోకి అంటుంది; బాబూ చాలా గర్వంగా, ఘనకార్యం చేసిన వాడిలాగ ఛాతీ విరిచి ఆమె వంక చూస్తాడు —

తెర

IV

అయిదో రంగం

(హాల్లో బాబూ బల్లపక్కని కుర్చీలో కూర్చుని ఉంటాడు. కొంచెం దూరంలో జయ అతనికి ఎదురుగా మరో కుర్చీలో కూర్చుని ఉంటుంది. మీనా బావకు దగ్గరగా కూర్చుని కథల పుస్తకం చదువుతూ ఉంటుంది. సమయము ప్రొద్దున ఏడుగంటలు)

జయ — ఇంక ఎన్నాళ్ళో లేదు. మీా పరీక్షలు దగ్గర కొచ్చినై.

మీనా — ఇప్పుడేం పరీక్షలే అక్కా! ఇంకా 4నెలల మాట

జయ — అప్పుననుకో. అయినా చదవాలె.

మీన — కష్టపడి చదువుతునే ఉండేగదే బావ ?

జయ — నీవు సంతోషించాలె. (వెక్కిరింతగా).

బాబు — చూశావా మీనా. నేను చదవటం లేదూ ?

మీన — ఏం మాటలే అక్కయ్యా అవి ! పాపం చదువుతునే ఉంటే ?

బాబు — నేను నిన్న జ్యోతిష్కుడు దగ్గరక్కూడా వెళ్ళొచ్చాను. నాకు ఇవి శుభదినాలు. తప్పకుండా మేలు కలుగుతుందన్నాడు.

జయ — నక్షత్రం బలం చేతే ప్యాసు కావాలె అయితే !

బాబు — నిజానికి అంతే. ప్యాసు కావటం అనేది కష్టపడి చదవటంలో ఉండదు. అదో గాలిపాటు.

మీన — అంతే. అంతే. (అంటుంది పుస్తకం చూస్తూ)

బాబు — అయితే నీవు పరీక్ష కెళ్లటం మాటూ ?

జయ — డబ్బు కట్టారా ?

బాబు — కట్టలేదు, రేపు పంపుతామను కొంటున్నా.

జయ — వద్దు పంపబోకండి.

బాబు — ఏం, పరీక్ష కెళ్ళవా ?

జయ — ఊహు...

బాబు — ఏం ?...

జయ — (మాట్లాడదు)

బాబు — చదవక పోతే మానే పరీక్ష కెళ్లటం మంచిది.

అసలు ఆడ వాళ్ళను ఊరికేనే ప్యాసు చేస్తారు.

జయ — అయినా వెళ్ళను.

బాబు — వెళ్ళాలె. తప్పదు.

(నవ్వుతుంది. అక్కయ్యనుజూచి... అక్క మీనను జూచి నవ్వుతుంది. బాబుకేం బోధపడదు ఏదో కుట్ర అనుకుంటాడు.)

బాబు — ఇవన్నీ సాగవు. వెళ్ళి తీరాలె. (అధికారిలా అంటాడు.)

జయ — అల్లాగే లెండి — (ఉదాసీనంగా)

మీనా — అబద్ధం, ఎందుకే అక్కయ్యా. వెళ్ళనని స్పష్టంగా చెప్పరాదూ ?

బాబు — ఎంచేత వెళ్ళవూ ? వెళ్లకపోతే నే నొప్పుకోను.

మీన — నీవు ఒప్పుకొనేదేమిటి? అక్కయ్య పరీక్షకు వెళ్ళదు బావా. దాని తరువాత నీ ఇష్టం!!

బాబు — ఎందుకు వెళ్ళనోనాకు చెప్పకపోతే, నేనొప్పుకోను.

మీన — చెప్పవే అక్కా చెప్పు. చేసిన పాపం చెపితే పోతుంది.

జయ — పాపంలేదు గీపంలేదు?

మీన— చెప్పవే (బతిమిలాడినట్లు—నవ్వుతుంది పెద్దగా)

జయ — ఏం జెప్పాలే ఏదో ఉన్నట్లు!!

బాబు — చాలా గొడవగా ఉందే వ్యవహారం—(విసుగ్గా) పరీక్షకు కూర్చుని తీరాలె. తెలిసిందా!

మీనా — వెళ్ళదు బావా ఏం, చేస్తావో చెయ్యి!

బాబు — వెళ్ళకపోతేనా ఎరగదూ!

మీనా — ఏం చేస్తావో!

బాబు — నేను ఇక మాట్లాడను.

మీనా — వెళ్ళుతుందిలే బావా. వెళ్ళుతుంది మొదలు కొ ట్టిస్తుంది చూస్తుండు (దీర్ఘాలుతీస్తూ అంటుంది.)

బాబు — దేనికు మేలుచేస్తే కొడేలూరావచ్చు. దాని కేం అసలు పరీక్షకు కూర్చోటం అవసరం

జయ — అల్లాగే (అని మీనా వంకజూచి పిరగబడి నవ్వు తుంది. మీనా కూడా పిరగబడి నవ్వుతుంది)

మీనా — (బావదగ్గరికొచ్చి బుజంమీద చెయ్యివేసి ఊపి పిచ్చిబావ ఏం తెలియదు!!

బాబు — నాకు తెలుసు లెద్దూ మీటక్కరు వేషం ఈ టక్కరుతనం నాదగ్గరసాగదు. తెలిసిందా

మీనా — సాగదా? సాగి అప్పుడే ఎన్నాళ్ళైంది—(నవ్వు (బాబుకు అనుమానం కలుగుతుంది. అనుమానంగా చూస్తాడు జయవంక. జయ తలొంచు కుంటుంది మీనా వంక చూస్తాడు మీనా నవ్వుతుంది. బాగా అనుమానం కలుగుతుంది)

బాబు — (కొంచెం భయం, కొంచెం సిగ్గుకలిగిన వాడిలాగ చూస్తూ) అయితే జయా...అదేనా? (జయ మాట్లాడదు మీనా పిరగబడి నవ్వుతుంది)

మీనా — ఆ. అదేనా........ఆఁ అదేనా జయక్కా

ఆ అదేనా... బావా... ఆ అదేనా... (అని వెక్కిరించి విరగబడి నవ్వుతుంది అదే నవ్వటం కాసేపు అయినతరువాత బాబు తెప్పరిల్లిచూస్తాడు)

బాబు — సరే. అయితే మీనా మీ అక్కయ్య పరీక్షకెళ్ళటానికి బొత్తిగా వీల్లేదా?

మీన —(వేళ్ళమీద లెఖ్ఖపెడుతూ)—కార్తీకం, మార్గశిరం, పుష్యం, మాఘం, ఫాల్గుణం—(అని ఒక్కొక్కమాటే-మెల్లగా, విన్నీవినపడని గొంతుకతో అని పెద్దగా) అంహుఁ వీల్లేదు బావా—బొత్తిగావీల్లేదు.

బాబు — సరే. సరే. (అంటూ వెళ్ళిపోతాడు)

ఆరో రంగం

(జయ అత్తగారిఇల్లు. హాలు. మీన అటూ ఇటూ హడావుడిగా తిరుగుతూ ఉంటుంది. హాలుపక్కన గది పంతులు ప్రవేశం)

పంతులు — మీనా.

మీన — ఏంకు కిండీ-మామయ్యా

పంతులు — లేడీ డాక్టరు వచ్చిందికదూ.

మీన — ఆ వచ్చింది. ఇంకా పదినిమిషాలు.

పంతులు — మీ అత్తయ్యా కూడా గదిలోనేఉందా.

మీన — అత్తయ్యా. రత్తమ్మగారు—పిన్ని అంతా ఉన్నారు మామయ్యా. మీరు అల్లాగ కుర్చీలో కూర్చోండి గడీ మారం చూస్తూ వెళ్లిపోతుంది. (పదినిమిషాలు అయినతరవాత)

పంతులు — మీనా.

మీన — (లోపలినుంచి వచ్చి)—ఏం, మామయ్యా—ఎం దుకూ పిలిచారూ?

పంతులు — తగ్గ లేదూ—

మీన —లేదు మామయ్యా. లేడీడాక్టరు దగ్గరే ఉంది. మీాకు ఊరికే ఆదుర్దాపడకండి.

పంతులు — నీవు నాదగ్గర ఉండు అమ్మా మీనా.

మీన — (నవ్వి) ఎందుకండీ మామయ్యా. మీకు కూడా నొప్పులొస్తున్నాయ్యా.

పంతులు — అంతకంటె ఎక్కువగానే ఉంది మీనా అక్క య్య ఏమంటున్నది మీనా.

మీన — (వెళ్ళిపోతూ)—ఏమంటుందండీ మామయ్యా పెద్దగానవ్వి.

రావే రావే బంగరు పాపా

(అంటూ పరుగెత్తుతుంది)

(మరిపదినిమిషాలైనతరువాత)

పంతులు — మీనా, మీనా.

మీనా — (లోపలినుంచే)—ఆ ఏం మామయ్యా.

పంతులు — ఏం?

మీన — ఏం, లేదు మామయ్యా-

పంతులు — లేడి డాక్టరుతో చెప్పు కొంత జాగ్రత్తగ ఉండమని.

మీనా — ఆ అల్లాగే...

(మరి అయిదు నిమిషాలు తరువాత)—

పంతులు — మీనా. మీనా.

మీనా — ఆ వస్తున్నా మామయ్యా. (పరుగెత్తుకొని వచ్చి మునసలాయన చెవులో)—మామయ్యా ఇంకా అయిదు నిమిషాలట —(లోపలికి వెళ్ళిపోతుంది)

బాబు—(ప్రవేశించి)—నాన్నగారూ...నేను బి ఏ ఫస్టు క్లాసులో ప్యాసు అయినానండీ!

పంతులు — మాతండ్రే—మానాన్నే. ఫస్టుక్లాసులో ప్యాసు అయినావా? మాతండ్రే—!!

(లోపలినుంచి పసిపిల్ల ఏడ్పు వినవస్తుంది. బాబు ఆశ్చర్యపడి సిగ్గుపడుతాడు...)

పంతులు — మీనా. మీనా. మీనా.

మీనా — (పరుగెత్తుకొచ్చి).—మామయ్యా, ఫస్టుక్లాసులో ప్యాసు అయింది అక్కయ్య!.

పంతులు — మాతల్లె—మాకన్నతల్లి. చల్లని కబురుచెప్పావు—బాబు ప్యాసు అయినాడనికూడా ఇప్పుడే విన్నాను—

మీనా — బావ, వచ్చేడే—బావా—అక్కయ్య మెడలు కొట్టేసింది. ఫస్టుక్లాసు మెడల్—బంగారపు మెడల్—ఎత్తాను మెడల్—

బాబు — అరే!— ఏమిటే!— మీనా! అప్పుడే! తమాషాగాఉందే—

మీనా — తమాషా-కాదు బావా!! చాలా తమాషా!!

ఏడవకు ఏడవకు-వెఱ్ఱి అబ్బాయి
ఏడిస్తే నీ కండ్లు-నీ లాలు కారు
నీలాలు కారితే-నేజూడ లేను జోజో

ఇంద్ర కన్యలొచ్చి-నిన్ను తే పేరు
చంద్ర కన్యలొచ్చి-పాట పాడేరూ.
నాగ కన్యాలొచ్చి-నాట్య మాడేరూ
దేవ కన్యాలొచ్చి-వీణ మీటేరూ
నిద్రపో పాపాయి-నిద్రపోవయ్యా.

ఎలోప్మెంటు

―――

౧

('కాంతమ్మ, లక్ష్మమ్మ, పెద్దపిల్ల, చిన్నపిల్ల, శాస్త్రి, రాధ, విజయ, అంతా హాలులో ఉంటారు. కాంతమ్మ పెద్ద తల్లికి తలదువ్వుతున్నది. లక్ష్మమ్మ చిన్నపిల్లకు తలదువ్వుతున్నది. విజయ బొమ్మతో ఆడుకొంటున్నది. రాధా, విజయలు దూరంగా కారంసు ఆడుతుంటారు')

లక్ష్మమ్మ — ఏమిటో వదినా. చిన్నప్పుడు చేస్తేనే బాగుంటుంది బొమ్మల పెండ్లిళ్లులాగ. ముద్దు ముచ్చట తీర్చాలంటే చిన్నతనంలోనే, పెండ్లి చెయ్యాలి. గెడ్డాలు మీసాలు వచ్చిం తరువాత పెండ్లేమిటి నాముఖం! ఒక గంధంపూసినా, పూల చెండ్లాడినా పసివాళ్లు చేస్తే ముచ్చటగా ఉంటుందిగాని, వయస్సు వచ్చి ఆంబోతుల్లా తయారైన తరవాత ఏం పెండ్లి అమ్మా!

కాంతమ్మ — అవునమ్మా వదినా, ఆమాటనిజం. చిన్నప్పుడే అయితే, అల్లుడు, అత్తయ్యా అని పిలవటం ఆపేక్ష పడటం, ఉంటుంది. ఈడొచ్చిన పిల్లలకు పెండ్లిచేస్తే, ఆ మొగుడూ పెళ్ళాం అతుక్కుపోతారేగాని, అత్తకూ మామకూ అచ్చట్లు ముచ్చట్లు తీరవు. నాకు పెండ్లి అయినప్పుడు నేను

ఎనిమిదేండ్లదానిని. మేజువాణీలో పెండ్లికొడుకుక్కు గంధంపూ
స్తూ చెంపమీద ఛెళ్లున కొట్టాను. పసిదాన్ని నాకేం తెలుసు.
ఎవరోచెప్పారు. అల్లాగచేయమని.

లక్ష్మమ్మ— నా పెండ్లిలో ఏమైంది అనుకున్నావు వదినా...
నీవు అప్పటికింకా కాపరానికి రాలేదు. జ్ఞాపకం ఉందోలేదో.
పెండ్లి అయిపోయింది. మూడు నిద్రలకొచ్చినప్పుడేనా, ఆఁహాఁ,
కాదు, కాదు మూడు నిద్రలు అయిపోయినై. పదహారు
రోజుల పండుగనాడు. ఏమైందిఅనుకున్నావ్. ఆయనఏమన్నా
నడవాలో మంచంమీద పడుకొని నిద్రపోతున్నారు. భోజ
నాలైన తరువాత. ఆయనకైనా అప్పుడు వయస్సు పదిహే
నో, పదహారో వుంటాయి. ఫిఫ్తు ఫారంగాబోలు చదువుతు
న్నారు. ఏమైందిఅనుకున్నావ్ వదినా (నవ్వుతుంది)

కాంతమ్మ— చెప్పి నవ్వు.. సంగతి తెలిస్తే మేమూ
నవ్వుతాము.

లక్ష్మమ్మ—అప్పుడాయనకు పిలకుండేది. 'విరగబడి నవ్వు
తుంది' నిద్రపోతున్నపుడే మెల్లిగా దగ్గరకెళ్ళి ఆ పిలక్కు తాడు
గట్టిదాన్ని మంచానికి కట్టాను. (విపరీతంగానవ్వు). వెధవది చూ
శావా, ఎంతచిన్నతనమో (నవ్వు—ఆపుకొని) అట్లాగే....ఇంత
కూచెప్పొచ్చింది ఏమిటంటే, చిన్నతనంలో పెండ్లిచేస్తేనే సర
దాగా ఉంటుంది. మీ విజయ మా రాముడు ఈడూ జోడు
గా ఉన్నారు. ఉ...అదీగాకా... పరాయి సంబంధంకాదు
మేనత్త మేనమామబిడ్డలూ...చక్కగా చిలకాగోరంకులా

ఉంటారు... నేనటం ఏమిటంటే వాళ్లిద్దరికి ముడి పెడదామని.

పెద్దపిల్ల — రాముడు బాగానే ఉంటాడే అమ్మా...చేస్తే బాగానే ఉంటుంది.

చిన్నపిల్ల — ఆ విజయ చచింద్రీ. రాముడు వత్తి బండరాముడు, వాడ్ని వంగతీసి గుద్దుతుంది.

లక్ష్మమ్మ — రేపు నీ మొగుడ్ని నీవు—పూలల్లో పెట్టి పూజిస్తావేమో చూస్తాగా ?

రాముడు — ఏమే అమ్మా విజయను నాకిచ్చి పెండ్లి చేస్తారా ? నేను విజయను చేసుకొంటాన! (అనిఎగురును)

౨

(కాంతమ్మ ఇల్లు, పిల్లలతో కాపురం. అంతా చిన్నవాళ్ళు ... రంగస్థలం వంటిల్లు.)

శాస్త్రి — అమ్మా. అమ్మా,

రాధ — పిలవబోకురా, అమ్మ దొడ్లో పూజచేసుకొంటూంది.

శాస్త్రి — చూడవే అమ్మా, పెద్ద అక్కయ్య చూడూ,

కాంతం — (దొడ్లోనించే) పెద్దతల్లీ, ఒక్క నిమిషం ఊరుకో అమ్మా పూజ చేసుకొనివస్తున్నాను.

పొడుస్తూ బాలుడూ పొన్న పువ్వూ ఛాయ
పొన్నపువ్వూ మీద బొగడ పుష్పూఛాయ
శ్రీ సూర్యనారాయణా !
మేలుకో హరి సూర్యనారాయణా.

శాస్త్రి — చూడవే అమ్మా అక్కయ్య నన్ను అధో గతివాడా అంటోంది.

పెద్దపిల్ల — నేనేమన్నా‌రా, వెధవ అన్నీ కల్పించుకొంటావు, అధోగతి వెధవవు.

శాస్త్రి — అమ్మా చూడవే

కాంతమ్మ — వస్తున్నా, నాయినా వస్తున్నా ఒక్క నిమిషం పోట్లాడకుండా ఉండండర్రా

ఉదయిస్తూ బాలుడూ ఉల్లిపూవూంచ్చాయు
ఉల్లి పువ్వ్యామీద ఉగ్గంపు పోడిచ్చాయు
శ్రీ సూర్యనారాయణ
మేలుకో హరి సూర్యనారాయణా
మధ్యాహ్న బాలుడూ మల్లిపువ్వ్యాచ్చాయు
మల్లె పూవ్వ్యామీద మంకెన్న పోడిచ్చాయు
శ్రీ సూర్యనారాయణ
మేలుకో హరి సూర్యనారాయణ.

విజయ — అమ్మా అమ్మోయి ... బావ చూడవే

కాంతమ్మ — (లోపలికొచ్చి) ఏమిటే పాపా, ఏమిటే సిగోడవ ?

విజయ — బావ చూడమ్మా ఏమంటున్నాడో,

కాంతమ్మ — రాముడూ, ఏమన్నావురా, దాన్ని, దాన్ని ఏమన్నావు ?

రాముడు — నేనేమన లేదు అత్తయ్యా,

కాంతమ్మ — మరి ఎందుకు అది ఏడుస్తుంది

విజయ — ఏమీా అనలేదేం, అబ్బనంగనాచీ తుంగబుర్రాను.

రాముడు — (నవ్వుతాడు)

విజయ — అదిగో మళ్ళీ నవ్వటం ఎందుకేం ?

అందరు — (నవ్వుతారు.)

విజయ — అదుగోనే అమ్మా అంతా నవ్వుతున్నారు. నేను అన్నం తినను.

కాంతమ్మ — అట్లా చిందులుతొక్కుతా వెందుకే, నవ్వితేఏం ? నవ్వారని అన్నం మానేస్తావా ? రా మాఅమ్మగదూ రా తల్లీ.

విజయ — ఊరికే నవ్వటం కాదే బావ చూడు.

కాంతమ్మ — మా తల్లిరా, నేను బావను కూకలేస్తానుగా, ఏమిరా రాముడూ, పాపమేమన్నావు. ?

రాముడు — నన్నేమన్నదో కనుక్కో అత్తయ్యా,

కాంతమ్మ — ఏమన్నావే ? మాట్లాడవేం ?

శాస్త్రి — బావ బావ పన్నీరూ బావను పట్టుకుతన్నేరూ, అని పాట పాడిందేఅమ్మా

విజయ — ఆ . . పాడేను. పాడితే ఏం తప్పా ?

కాంతమ్మ — ఏంతప్పులేదమ్మా, ఓస్ ఇంతేకదా, ఆ, పాడితేవాడేమన్నాడే నీవుఏడ్వటానికి ?

విజయ — పాడితేఏమమ్మా, పాడితే బావనన్ను . . . ఎం

ము? నాలేం !

కాంతమ్మ — ఏమన్నాడో చెప్పవేం ?

పిల్లలు — చెప్పూ, చెప్పూ మరి... (నవ్వుతారు), చెప్పూ బంగమూతి పెడతావేం ?

విజయ — ఊ, ఊ, బావటా నన్ను పెండ్లిచేసుకొని, నన్నేతంతాడుట ! (ఏడుస్తుంది)

కాంతమ్మ — ఓస్ ఇదా ఇంతకూ సంగతి, పెండ్లి అయినతరువాత సంగతిగదా ? దానికి యిప్పటినుండీ ఏడ్వటం ఎందుకులే : అయినా ఇప్పటి కాలంలో పెళ్ళాంల మొగుళ్ళనే పట్టుకు తంతున్నారు.

విజయ — నేనే తంతా నిన్ను

రాముడు — పెండ్లిగానీ మరి

కాంతమ్మ — ఏమన్నాడే, మరి ఇదొతావు,, నగలు పోతావు, నగలమూరి వంకాయవు, తినుతొందరగా.

విజయ — బావా వాళ్ళంతా తినిపోయినారే అప్పుడే !

కాంతమ్మ — నీకుకూడా తినుమరి, వెళ్ళి వాళ్ళతో కలిసి ఆడుకోందువుగాని,

విజయ — బావదగ్గర మంచి బొమ్మలున్నాయె అమ్మా

కాంతమ్మ — టక్కరు లంజ, కావలంటే ఇస్తే మేమళ్ళీ!

వీధి గుమ్మంలోనుంచి

వెండి కొండలా ఈశ్వరుడండీ

భమిడి కొమ్ములా బసవయ్యండీ

ఏనుకొండలా వెంకన్నండీ,

డూ, డూ, డూ, డూ, వెంకన్నా

అదిగో గంగిరెద్దు వచ్చింది. ఒక్క ముద్దతిను చెయ్యేదీ– ? చెయ్యికడుక్కోని వెళ్ళవే, పాపా ఇటురా మూతినిండా ఎంగిలే—ఊఁ ఇఁహ వెళ్ళు ...

3

("వంటిల్లు—కాంతమ్మ కూరలు తరుగుతూ ఉంటుంది. కాంతమ్మ ఆడబిడ్డ లక్ష్మమ్మ వంటలోవుంది.")

కాంతమ్మ — ఇవ్వాళనీవు మడికట్టుకున్నావు కాబట్టి నాకు కాస్త చెయ్యి తెరిపిఅయింది. రోజూనూ చాకిరేకదమ్మా నే నూ పెద్దదాన్ని అయిపోయినాను వదినా, ఇంక చెయ్యలేను

లక్ష్మమ్మ — ముప్పైఏళ్ళకే వచ్చిందా ఏం ముసలితనము! ముక్కలైన ముసలితనము ! వెంట వెంటనే కాన్పులురాబట్టి అయిదుగురు పిల్లలతల్లివైనావు కాని లేకపోతే నీకూ పైలా పచ్చీసు మీద ఉండాల్సిన వయస్సుకాదూ!

కాంతమ్మ — వయస్సా, నావయస్సే చెప్పాలె, ముసలి దానినై కూర్చుంటే.

లక్ష్మమ్మ — అప్పుడే ఏమైంది వదినా, ఇంకా కోడళ్లు రావాలె, అల్లుళ్లురావాలె. నడుంవంగాలె, (దీర్ఘాలతో)

కాంతమ్మ — నిజానికి అంతేగాని నేనుమటుకు బీద ఇంటి పిల్లనైనానరే, నాకుకాస్త చేతికక్కర కొచ్చే పిల్లను

చేసుకోవలెనని ఉందివదినా ?

లక్ష్మమ్మ — కోడలొస్తేమటుకు అక్కరకొస్తారా ? ఏమిటో మనమనుకోటమే కాని అది వచ్చేసరికి, అత్తకూ పుడుతుంది రమ్మా—ఏదో పాటంవుంది ఎరుగవూ ?

కొడుకు పుట్టాడంటె కొండకెక్కుదురు,
కోడలొచ్చిందంటె రచ్చలెక్కుదురూ...అనీ

అయితే ఏదో మాటొచ్చింది కాబట్టి అంటున్నాను వదినా. పెద్దపిల్లలిద్దరూ, మా రాముడికి ఈడుగా పోయిందీ, ఈవిజయను మారాముడుకిచ్చి పెండ్లిచెయ్యాలె. మా అన్నయ్యతో వియ్యం పొందాలని నాకు చిన్నప్పటినుంచీ కోరిక ఏం వదినా ?

కాంతమ్మ — నాదేముందమ్మా, మీ అన్నయ్య ఇష్టం. మీఇష్టం.

లక్ష్మమ్మ — ఏం శాణితనమమ్మా, బొత్తిగా నీపెత్తనంలేనట్టే మాట్లాడుతావు. అయినా నిజానికి మా అన్నయ్యదేముంది ?

కాంతమ్మ — ఇవ్వటానికి నాకేంఅభ్యంతరం లేదు వదినా. రాముడికి చదువు చెప్పించు. వాడుగనక స్కూలుఫైనల్ ప్యాసు అయినాడా తప్పకుండా విజయనిచ్చి ముడేస్తా.

లక్ష్మమ్మ — ఏమోనమ్మా యింగ్లీషు చదువులేమి చెప్పిస్తామో, పల్లెటూరి వాళ్ళం, ఆడూళ్లో వున్నంత చదువు చెప్పిస్తాం. ఆపైని బస్తీకాపురం పెట్టి చెప్పించడానికి ఆయన

ఏమంటాడో.

కాంతమ్మ — చదువు లేకపోతే పిల్లనియ్యమమ్మా వదినా.

లక్ష్మమ్మ — ఇప్పుడు ఈచదువులు రక్షిస్తాయి. మా అన్నయ్య చదివాడు బి. యే. బి. యల్. ఏంలాభం— రేపు మా అబ్బాయి చదివినా అంతేగా.

కాంతమ్మ — ఏం లాభం లేకేం, నెలకు నూరురూపాయలు సంపాదిస్తున్నారు

లక్ష్మమ్మ — సంపాదిస్తున్నాడు (ఈసడింపుగా) సాహేబు సంపాదన అంతా బూబుకుట్టుపోగులకుసరి. సెంటు భూమి లేదూ. చారెడు గది లేదూ తలదాచుకొంటానికి.

కాంతమ్మ — ఏం ఎక్కిరిస్తావు వదినా, మీకు కాంగా పది ఎకరాల భూమి ఉందనీ, భూమి ఉంటే ఏం లాభం. తినటం ఆకుక్కిమంచంలో కూర్చుని ఊగటమేగా, పది మందిలోకి వెళ్లటమూ, మన్ననా! మర్యాదా ?

లక్ష్మమ్మ — మన్ననా మర్యాదా ఉన్నాయి మా అన్నయ్యకు...ఏంలాభం పట్టుమని పది రూపాయలు కావాలంటె పెట్టెలోవుండవు. అర్ధరాత్రివేళ వచ్చి అడిగినా మీఅన్నయ్య ఇనప్పెట్టెతీసి నాలుగొందలు అయిదొందలు, ఎంతకావాలంటే అంత, దొంతర్లుదొంతర్లుగా తీసి ఇవ్వగలడు. ఏమిటో బస్తీ. సంపాదనంతా అదో చిత్రం. నాలువందలు సంపాదిస్తున్నా, ఆయనకూడా మంగలిసికూడా రేపిస్తానుపోరా, అంటాడు.

కాంతమ్మ — అవునమ్మా వదినా, మాదగ్గర డబ్బులే

నీమాట నిజమే. ఏదో సంపాదించుకొంటున్నాం. తింటున్నాం బీదవాళ్లమే. మాపిల్లను నీవు చేసుకోకు. నీపిల్లను మాకియ్యకు. అంతేగా.

లక్ష్మమ్మ — అదేమిటి వదినా అట్లా అంటావు. మారాముడికి చదువులేదని నీవేగా పిల్లనియ్యనన్నావు. నేనుచేసుకోనన్నానా ?

కాంతమ్మ — చదువుకొంటే వాడు ఇస్తాను. చదువుకోకపోకపోతే ఇయ్యనిమాట నిజమే.

లక్ష్మమ్మ — పోన్లే వదినా. ఇయ్యకపోతే పెండ్లికాకపోదూ. ఏదో అన్నయ్యకూతుర్ని చేసుకొందామనిగానీ, మావాడికి కేవీపాటికి బంగారపు బొమ్మలాంటి పిల్లను చేస్తాను.

కాంతమ్మ — అయ్యో, అదేమిటి వదినా, ఆమాత్రానికి అల్లా ఇదై పోతావేమమ్మా ! అయినా ఎప్పటిమాటో. భగవంతుడు, సర్గ్గా చూస్తే ఇంకా అయిదారేండ్లమాట. ఊరికే నీవు ఇదాతావేమిటి ? అయినా వాడికి చదువురాదని నీవు అనుకోటం ఎందుకూ ! నిక్షేపంలాగ వస్తుంది. బిద్యో ప్యాసు అవుతాడు. అప్పుడు నేను విజయనిచ్చి పెండ్లిచేయకమానను.

లక్ష్మమ్మ — ఏమో నీమాట చలువను అంత వాడుకావాలగదా! ఇప్పుడు, ఆకుంక నాలుగో క్లాసట. తప్పాడు వెఘవ క్రిందటి సంవత్సరం.

విజయ — (అప్పుడే ఆమాటవిని) బావ నాలుగు తప్పాడు అత్తయ్యా (నవ్వి)

తప్పాడు, తప్పాడు, నాల్గో క్లాసూ తప్పాడూ
చదవాడూ, చదవాడూ, పాఠాలేమీ చదవాడూ
మెక్కాడూ మెక్కాడూ. చక్కిలాలూ మెక్కాడూ.
బొక్కాడూ బొక్కాడూ అటుకులన్నీ బొక్కాడూ.
తింటాడూ తింటాడూ తేరతిండి తింటాడూ
ఆడాడు ఆడాడు అల్లరిపిల్లల గూడానూ
కొట్టాడూ కొట్టాడూ ఆటలో అబ్బయ్యను కొట్టాడూ
అప్పుడు వాళ్ళనాన్న వచ్చాడూ
బెత్తం ఒకటీ తెచ్చాడూ,
స్తంభానికి కట్టాడూ

'అని పాడుతూ వెళ్ళిపోతుంది'

లక్ష్మమ్మ — ఇదెప్పుడొచ్చిందమ్మా వదినా

కాంతమ్మ — నేనూ చూడలేదూ వదినే, దీన్ని చేసికొని నీవే సుఖపడతావమ్మా!

లక్ష్మమ్మ — మరేం ఫరవాలేదూ. పెద్దయితే అన్నీ పోతయి. ఒక పిల్లపుట్టిందాకా ఇట్లాగే ఉంటుంది ఎగురుడు. వదినా నీవెళ్ళి పిల్లలను పిల్చు అనిపోసుకో పొద్దుకూకస్తున్నది. అయిందైనట్లుంది నేనే వంటచూస్తాను. నీవెళ్ళు.

౮

(ఇంట్లో ముందున్న పెద్దహాలు రంగస్థలము. మేడపైన పిల్లలంతా ఆడుకొంటూంటారు. రాముడు, విజయ హాలులో

ఉంటారు. విజయ బొమ్మల పెండ్లి చేస్తున్నది.)

విజయ — బావా నీకు పెండ్లిమంత్రాలు వచ్చా ?

రాముడు — ఎందుకే విజయా

విజయ — బొమ్మల పెండ్లి చెయ్యాలె. అన్నీ సిద్ధమైనవి. బ్రాహ్మడు దొరికలేదు.

రాముడు — బొమ్మల పెండ్లి ఎందుకుగాని. నిజం పెండ్లి చేద్దామా ?

విజయ — నిజం పెండ్లి ఎట్లాగురా చేయటం ?

రాముడు — మనం ఇద్దరం పెండ్లి చేసుకొంటేనా, నిజం పెండ్లి అయిపోతుంది.

విజయ — మన ఇద్దరికీ పెండ్లా, బలే తమాషామాట అన్నావే. ఇందాకా అమ్మానానాకూడా ఈ మాటే అను కొన్నారు.

రాముడు — ఏమనుకొన్నారే విజయా చెప్పవూ ?

విజయ — మా నాన్న, నన్ను నీకిచ్చి పెండ్లి చేస్తానన్నాడు. మా అమ్మ వద్దన్నది.

రాముడు — అవునే విజయా, మా అమ్మకూడా నిన్నే పెండ్లిచేసుకోమని నాకెన్నోసార్లు చెప్పింది.

విజయ — ఆఁ హాఁ

రాముడు — ఆఁ హాఁ కాదు. మరి నీకిష్టమేనా ?

విజయ — అమ్మ వద్దన్నదిగా ?

రాముడు — అత్తయ్య వద్దంటే ఏం లేవే. మనం ఇద్దరం

పెండ్లి చేసుకుందాం.

విజయ — అమ్మో అమ్మ తంతుంది.

రాముడు — (విజయను కావిలించుకొని) విజయా మనం తప్పకుండా పెండ్లి చేసుకొందాం. బలేసరదాగా ఉంటుంది. ఎంత తమాషాగా ఉంటుందనుకొన్నావ్.

విజయ — మా అమ్మ చూస్తే తన్నదురా ?

రాముడు — అవునసుకో. అత్తయ్య తంతుంది. కాని. అత్తయ్య చూడకుండా చేసుకొందాం.

విజయ — (పెద్దగా నవ్వుతూ) ఎవ్వరూ చూడకుండా పెండ్లేమిటిరోయ్. మేళాలు తాళాలు ఏమీ లేకుండా నేనాపెళ్ళి?

రాముడు — అదికాదే. చూడూ ఒక తమాషా చేద్దాం. మనం ఇద్దరం కలిసి సాయింత్రం వెళ్ళిపోదాము.

విజయ — ఎక్కడికి ?

రాముడు — ఎక్కడికేమిటి తాతయ్యగారింటికి.

విజయ — అమ్మో గుంటూరు తాతయ్యగారింటికా ? అమ్మో అక్కడికి ఎల్లాగ వెళ్ళటం.

రాముడు — రైలు మీద గుంటూరు పోలేమూ ? అయ్యో... నేను ఎన్నిసార్లు రైళ్ళో ప్రయాణం చేశానో నీకు తెలుసా. లక్షసార్లు. గుంటూరేమిటి మెడ్రాసుదాకాపోగల్గుదు !

విజయ — అబ్బ ! మెడ్రాసే. ! అయ్యబాబో ! నీవొక్కడివే!

రాముడు — ఆ. నేనొక్కడ్నే ! మద్రాసేమిటి ? ఇంకా ఎంత

దూరంపోమ్మన్నా నాకేం భయంలేదు.

విజయ — మెడ్రాసు దాటిన తరువాత ఏముందీ బావా!

రాముడు — అక్కుట పెద్ద సముద్రం ఉంది.

విజయ — (ఆశ్చర్యముతో) పెద్ద సముద్రమూ! బందరు సముద్రానికన్నా పెద్దదా ?

రాముడు — ఇక్కడ సముద్రం నీవు చూశావా ?

విజయ — నా అమ్మ సముద్రస్నానానికి తీసికెళ్ళిదింలే.

రాముడు — ఇక్కడ సముద్రమూఏముందిలే. వెధవది. అవతలొడ్డుకనిపిస్తునేఉంటుంది.

విజయ — అవతలొడ్డు కనిపిస్తుంది ? ఆ తెలివిగలవాడివె?

రాముడు — కనిపించకేమే నీవు చూశావా పెట్టావా ? మద్రాస్ దగ్గర సముద్రం అంటే... అదే అసలు నిజమైన సముద్రం. ఎంత పెద్దదనుకొన్నావేమిటి ? అబ్బ చెప్పలేం. తల కాయగిర్రున తిరిగిపోతుంది.

విజయ — (ఆశ్చర్యంతో) అబ్బ గుంటూరులో ఉందిరా సముద్రం.

రాముడు — గుంటూరులోనా, ఆ ...... గుంటూరులో సముద్రంఅదో తమాషా సముద్రం.

విజయ — ఏమిటి ? ఏమిటి తమాషా చెప్పవు

(దగ్గరకు వస్తుంది)

రాముడు — అదోతమాషాలే. ఇన్ని సముద్రాలున్నాయూ గుంటూరుసముద్రం లాంటిది నేనెక్కడాచూడలేను.

విజయ — తమాషా ఏమిటో చెప్పరాదో యమ్మా ఊరికే ఊరిస్తావుకానీ.

రాముడు — అదిఏమిటంటే చెప్పనా ? సముద్రంలో నీళ్లు ఎల్లాఉంటాయిచెప్పు.

విజయ — చల్లగా ఉంటాయి.

రాముడు — అప్రనామరి. గుంటూరు సముద్రంలో నీళ్ళు ఎర్రగా ఉంటవి.

విజయ — ఎర్రగా నే—అంటే కుం కంలాగ ?

రాముడు — కుంకం ఏమిటే...రక్తంలాగ.

విజయ — అయ్యబాబో... రక్తంలాగ ఎర్రగా ఉంటయ్యన్నమాట ! తాతయ్యగారింటికి వెళ్ళినప్పుడు నేను అది చూడలేదురా.

రాముడు — నీవేంచూస్తావ్. ఆడపిల్లవు మీఅమ్మతోపాటు ఇంట్లో ఉంటావు. కాకపోతే ఎక్కడికైనా పేరంటానికి వెడతావు. అంతేగా ? మామయ్యకు అసలే భయం నిన్ను ఎక్కడికైనా తీసికెళ్ళటానికి, మనంఇద్దరం వెడదాంరా ? నీకన్నీ చూపిస్తా. ఆసముద్రం కొండలు అవన్నీ చూపిస్తా

విజయ — నీవు ఎప్పుడన్నా కొండ ఎక్కావ్ బావా ?

రాముడు — ఓ. కొండ చివరకొమ్మకెళ్ళా.

విజయ — కొండలకు కొమ్మలుంటాయా, (నవ్వు)

రాముడు — కొమ్మంటే ఆచివరకెళ్లానన్నమాట.

విజయ — అమ్మో భయమేయలేదూ ?

రాముడు — మొగాళ్ళకేం భయం... నిన్నుకూడా తీసి కెడతా, రా

విజయ — అమ్మయ్యో, ? నేను కొండ మీదికి రాను బాబూ, ఆచివర ఏముంటుంది. అక్కడ నుంచుంటానికిపీలేనా ? పడిపోర్రా ?

రాముడు — ఆచివర ఎట్లా ఉంటుందనుకొన్నావు.?...అదో తమాషాగాఉంటుంది. నీవైతేనా కళ్ళుగిర్రున తిరిగి పడి పోతావు.

విజయ — మరి నీవెట్లా ఉన్నావు?

రాముడు — మరి నీమోస్తరు నేను ఆడపిల్లనా? మరి ఆ కొండ ఎక్కుతుంటే... పెద్దపులులు అవీ అరుస్తూఉంటం విన పడుతుంది.

విజయ — పెద్దపులులే—అయ్యబాబో!—నేను రాను బాబూ. నేను అసలు రాను.

రాముడు — ఓసి, ఊరికే నే భయపడతావేమే. పగలు ఉండవు అవీ! రాత్రిళ్లు తిరుగుతూఉంటవి.

విజయ — రాత్రిళ్లుమనం అక్కడికి పోగూడదన్న మాట.

రాముడు — ఆహా...అయితే తుపాకి అవీ ఉంటే వెళ్ళి వాటిని చంపొచ్చు.

విజయ — నీవు చంపగలవూ పెద్దపులిని?

రాముడు — నేనా? పెద్దపులినా? రాత్రిళ్లా ఆహా చిన్న

పిల్లలు చంపలేరే! పెద్దఅయిన తరువాత తప్పకుండా చంపుతా. అసలు పెద్దపులులను సింహాలను వేటాడాలని నాకు సరదా.

విజయ — పెద్ద అయిన తరువాత చంపుతావా?

రాముడు — ఓ.....

విజయ — తాతయ్యగారింటికెళ్ళితే తాతయ్య కోప్పడ్డూ?

రాముడు — తాతయ్య ఏం కోప్పడ్డు. బలే సంతోషిస్తాడు. మానాయినే, మా అమ్మో, అంటూ ఎత్తుకొంటాడు. కాసే పు అయిన తరువాత తాతయ్యా, తాతయ్యా, మేమిద్దరం పెండ్లి చేసుకొంటాంఅని చెపుదాం తాతయ్య మర్నాటికల్లా లగ్నం కుదిర్చి జైమంటూ పెండ్లిచేస్తాడు.

విజయ — అమ్మ, నాన్న రావద్దా?

రాముడు — అన్ని సిద్ధం అయిన తరువాత వస్తారూ.

విజయ — వచ్చి కోప్పడరూ?

రాముడు — పెండ్లిఅయిపోయిన తరువాత ఏం జేస్తారూ?

విజయ — నిజం పెండ్లేనా?

రాముడు — ఆ, నిజం పెండ్లే?

విజయ — బాజాలూ మరి?

రాముడు — బాజాలూనూ?

విజయ — గాసు లైట్లూ?

రాముడు — గాస్ లైట్లేం కర్మం! ఎలక్ట్రిక్ లైట్సు పెట్టిద్దాం.

విజయ — మరి మనకు కొత్తబట్టలూ:

రాముడు — తాతయ్య కొని ఇస్తాడు.

విజయ — అవునురా? బలే తమాషాగా ఉంటుందిగదూ?

రాముడు — గమ్మత్తు. మరివెడ దాం ఎవరికీ తెలియకుండా

విజయ — అమ్మో మరినాకు ఆకలై తేనో?

రాముడు — నా దగ్గిర డబ్బు ఉందిగా, ఇదిగో

విజయ — అయ్యబాబో ఎక్కడదమ్మా ఆనోటూ?

రాముడు — ఎక్కడో సంపాదించాను. వెడదాంరా. నీకు బొమ్మలూ అవి కొనిపెడతాను.

విజయ — మొగ్గలేసే బొమ్మకొంటావా?

రాముడు — ఒక్క మొగ్గేసేదేనా? మొగ్గలేసేవీ, ఉయ్యాలలూగేవీ డ్యాన్సు చేసేవి, అవన్నీ కొంటా?

విజయ — నిజంగా?

రాముడు — వెడదాం—మరి ఎవ్వరితో చెప్పకుండా?

విజయ — అమ్మతో చెప్పిరానా?

రాముడు — ఛా దద్దమ్మా, చెప్పిందంతా విని అమ్మతో చెప్తానంటావేం. చెపితే మన పెండ్లీకాదు, పైగా రెండుతంతుంది.

విజయ — మరి ఎవరితో చెప్పేది?

రాముడు — పిచ్చిమొద్దూ? ఒకరితో చెపటం ఎందుకూ? వెళ్ళిపోదాం.

విజయ — ఒక్కళ్ళమే. నేను రాను.

రాముడు — ఛా తమాషాగా వెడదాంరా.

విజయ — అమ్మగనక ఏమన్నా అన్నదా అంటే నీమీద చెపుతానబ్బాయ్.

రాముడు — ఓ. ఏమన్నా చెప్పు—నేను కావనను......
నేనే—నిన్ను...పెండ్లి చేసుకొంటే..................
నీవు...నాకూ ఏమవుతావూ?

విజయ — నీవు నాకూ మొగుడవురా.

రాముడు — నీవూ నాకూ పెళ్లాసివే. 'తెర'

x

(స్థలం మేడపైన గది. గదిలో విజయ ఉంటుంది అప్పుడే స్నానంచేసివచ్చి బట్టమారుస్తుంటుంది. రాముడూ స్నానంచేసి మంచి బట్టలు వేసుకొన్నాడు. నిక్కర్ తొడిగాడు. పైన తెల్లని షర్టు కాలరుపైకి నెట్టి స్పోర్ట్సుమెన్ లాగా తయారయినాడు పచారుచేస్తూ)

రాముడు — 'రిస్టు వాచి చూచుకొని' ('స్వ') రాదేం ఇంకా ఈవిడ. సాయింత్రం ఆరు గంటల బండి అంటుతుందో, అందదో ఆబండి తప్పితే ఇంకో బండి ఉందిగాని ఇంతిలోకే మామయ్య వచ్చినా, కథ అడ్డంతిరుగుతుంది. లేకపోతే అత్తయ్యకు ఆచూకీ సోకినా పక్కలు విరగపొడుస్తుంది. ఈయిద్దరికీ అందకుండా, సంజె చీకట్లో దొడ్డి గుమ్మానె ఉడాయించాలె. ఇంకా ఈవిడ రాదేం? ('ప్ర') విజయ లక్ష్మీరాణా సాహెబా

వారు...మహారాణివారూ, కదిలి రండమ్మా, అమ్మగారి సింగారం పూర్తి అయిందా?

విజయ — (ప్రవేశించి)అథార్టీ చేస్తున్నావే అప్పుడే!

రాముడు — పెండ్లాం మీద అథార్టీచెయ్యరాఏమిటి? మొగాళ్ళు.

విజయ — అబ్బో మహాదొడ్డ మొగాడివి దిగొచ్చావు లెద్దూ!అసలు నీకు నేనూ...పెళ్ళాన్ని అయితే కద.

రాముడు —నీవు నాకు పెళ్లానివి కాదూ?

విజయ — కాదు, నేను నీపెళ్ళాన్ని కామపో.

రాముడు — ఎంచేత?

విజయ — నీకూ నాకూ ఇంకా పెండ్లికాండే!

రాముడు — ఒస్ ఇంతేకదా, రేపు అవుతుంది.

విజయ — అవుతూంది, అవుతూంది—అబ్బాయికి పెండ్లి ఎట్లాగుఅవుతుంది.

రాముడు — కాకపోయినా నాకు కాబోయే పెళ్లానివి కా బట్టి నీమీద నాకు అథార్టీ ఉంది తెలిసిందా? కాబట్టి అథార్టీ చేస్తాను.

విజయ — చేస్తావు, చేస్తావు, చేస్తేఎరగవూ ?

రాముడు — ఏమిటేవ్ విజయా, నీవు జూస్తే పెంకెమనిషి లాఉన్నావే! నేను నీకు మొగడ్ని, కాబట్టి నేను చెప్పినట్లు నీవు వినాలె.

విజయ — నేను వినను—నీవు నాకు మొగుడివి కామఫో.

రాముడు — అమ్మబాబో నేను నీతో వేగలేనేవ్. అయితే ఇంతకూ ఒక్కటిచెప్పూ నీవు నాకు పెళ్ళానివి అవునా కాదా, అసలు ఆసంగతి చెప్పూ?

విజయ — కాదు. నేను నీపెళ్ళానిని కాదూ (దీర్ఘాలుతీస్తూ)

రాముడు — అట్లాగయితే ఎట్లాగమ్మా, ఇందాక సరేనంటివే గుంటూరు వెళ్ళి గమ్మత్తుగా పెండ్లిచేసుకొందాం అంటివిగదే, మళ్ళీ ఇప్పుడిదేమిటమ్మా ('దగ్గరకు వెళ్ళి') ఏమే విజయా?...('మెడమీద స్నేహపూర్వకముగా చేయివేసి') మరి నన్ను పెండ్లి చేసుకోవ్వూ?

విజయ — చేసుకుంటా.

రాముడు — అదిగో విజయ ఎట్లాగైనా మంచిదే. విజయ చాలా మంచి పిల్ల. అందరి పిల్లల్లోకి విజయ మంచి పిల్ల. అన్ని సబ్బుల్లోకి సల్లసబ్బు మంచిది. విజయా మరి బయలుదేరూ వెడదామూ.

విజయ — ఎక్కడికీ?

రాముడు — మళ్ళీ ఎక్కడికీ అంటావేమే? గుంటూరు వెళ్ళటం, పెళ్ళిచేసుకోటం. అదంతా అనుకొన్నాంగదే.

విజయ — అమ్మో నేను గుంటూరు రాను బావా, నీకు కోపంవస్తే వచ్చింది. అమ్మకోపంవస్తుంది చెప్పకుండా వెడితే.

రాముడు — అయితే నీవు రావా?

విజయ — రాను ...'నవ్వుతూ,

రాముడు — అయితే నామాట వినవన్న మాట.

విజయ — వింటా.

రాముడు — అదీ జయరాణి ఎట్లాగయినా మంచి పిల్లే!

జయ ఎంతో మంచి పిల్ల
గయ్యాళి, గయ్యాళికాని పిల్ల
కయ్యాలు, కయ్యాలు లేని పిల్ల
జయ ఎంతో మంచి పిల్ల.

ఏమే జయ నీవు మంచి పిల్లవు కావూ?

విజయ — మంచిదాన్ని.

రాముడు — ('ముద్దుపెట్టుకొని') నేనో ?

విజయ — నీవూ మంచి వాడవే.

రాముడు — మరి నేను చెప్పినట్లు వింటావా ?

విజయ — ఊఁహూ

రాముడు — ఇందాక వింటానంటివి కదే ?

విజయ — వింటా, వింటా, ఊహూ, వినను, ఊఁ పోన్లే వింటానురా బావా వింటానులేరా.

బిక్షుక బాలుడు — ముక్కు పచ్చలా — చిన్నాదానా
ఎక్కుతావా రైలూ బండీ
చక్కదనమూ — చూచినన్నా
ఎక్కనివ్వడో — జాతీవాడూ — (అని

పాడుతూ ఉంటాడు.)

విజయ — 'భయంతో' వీడికెట్లా తెలిసింది బావా, అమ్మతో చెపుతాడేమో !

రాముడు — ఛా. వాడెవరో పాడుకొంటూ పోతున్నాడు బజార్లో. నీకే భయం... ఇహ బయలు దేరుదాం.

విజయ — అమ్మో నాకు భయంగా ఉందబ్బా.

రాముడు — నీకేం భయం లేదు. నేనున్నానుగా, దొడ్డి గుమ్మం దగ్గరుంటూ నేను ముందెళ్లి. నీవు మెల్లగా ఎవ్వరూ చూడకుండా వెళ్ళిపోయిరా ఏం ?

విజయ — సరే ముందు నువ్వెళ్ళు.

పంతులు — (ప్రవేశించి) విజయతల్లీ ఎక్కడికమ్మా వెళ్లుతున్నావూ ?

విజయ — (భయంతో) ఎక్కడికి లేదునాన్నా.

పంతులు — చీకటిపడ్డది. దొడ్లోకి నల్లేవు పురుగూబుట్రో ఉంటాయి. అయితే అమ్మాయీ నాజేబులోనుంచి ఏదైనా తీశావా నువ్వు ?

విజయ — నేనేం తీయలేదునాన్నా, నేనేమిరుగుదునూ ?

పంతులు — మరి ఏమైపోయిందే పదిరూపాయలనోటూ, పొద్దుటినుంచీ వెతుక్కొని చస్తున్నాను. తీస్తే నీవే తీయాలె ఎప్పుడన్నా కానీ అర్ధనా తీస్తూవుంటావు.

విజయ — నోటు నాకెందుకు నాన్నా, నేను నోటు తీస్తే నేమిటీ ?

పంతులు — ఎవరి దగ్గరైనా నోటు చూశావా ? పోనీ

అది చెప్పు ?

విజయ — చిన్న కాయితం గదు నాన్నా ?

పంతులు — ఆ, ఆ, ఇంత కాయితం.

విజయ — దాని మీద అక్షరాలుంటవి !

పంతులు — ఆ, అదే ఎక్కడుంది ?

విజయ — అదిస్తే పూపాయిలిస్తారుకదు నాన్నా ?

పంతులు — ఆ, అదేనే ఎక్కడుంది, ఎవరుతీశారు ?

విజయ — ఏమో నాన్నా

పంతులు — భడవా, నీకేదో తెలుసు నిజంచెప్తావా, చెప్పవా ? ('చెవ్వు వత్తి కొట్టబోతాడు')

విజయ — నేగాదు నాన్నా తీసింది.

పంతులు — పోనీ ఎవరు తీశారో చెప్పు ?

విజయ — ఎవరుతీశారో నాకు తెలియదు నాన్నా. బావ దగ్గర అటువంటి దొకటుంటే చూశాను.

పంతులు — ఆసిభడవా, ఇందాకటినుంచీ ఆమాటచెప్ప వేం ? ఏడీ వెధవ ? ఎక్కడున్నాడు.

విజయ — దొడ్డికుమ్మం దగ్గరున్నాడు.

పంతులు — రా, చూపిద్దువుగాని రా వెధవ దొంగతనం కూడా నేర్చాడూ ?

('నిష్క్రమణం,)

. . .

విజయ — 'దొడ్డికుమ్మం దగ్గర ప్రవేశించి' బావా ?

రాముడు — ('గొంతుబిగబట్టి గుసగుసలాడినట్టుగా')
రావే, విజయా, గుంటూరు బండికి టైము అయిందీ...

పంతులు — (ప్రవేశించి) 'రాముణ్ని చెయ్యిపట్టుకొని' ఏమిట్రా, ప్రయాణమా? ఇద్దరు కలిసి వెడదామనుకొన్నారా, ఓరి వెధవా, నోటుఏదీ ?

రాముడు — ఏం నోటూ ? నేనేమెరుగుదునూ ?

పంతులు — నా జేబులోంచి నోటుతీయలా ?

కాంతమ్మ — వాడేమెరుగునండీ, పాపం వాణ్ని కొట్టబోతారూ, చిన్న వెధవనూ ?

విజయ — నోటు తెచ్చాడే అమ్మా, నేను చూశాను. నాకు చూపాడు కూడాను. మనంఇద్దరం గుంటూరు తాతయ్యగారింటికి వెడదాం అన్నాడే. మనంఅక్కడ పెండ్లిచేసుకుందాం అని కూడా అన్నాడే అమ్మా.

పంతులు — నీవూకూడా వున్నావూ ఈ కుట్రలో ?

విజయ — నేనేమెరుగనునాన్నా బావే నన్ను గుంటూరు తీసికెడతానంటే నేను రానన్నాను నాన్నా.

కాంతమ్మ — కాసేపు మీరు రాకపోయి నట్టయితే కట్నమూ కానుకాలేకుండా, మీ కూతురుకు మొగుడొచ్చేవాడు. ఇంతకూ నోటు మీ చేతికొచ్చిందా ?

పంతులు — రాలేదు. వాడేం ఎరగట్ట !

విజయ — బావదగ్గర నోటు వున్నది నాన్నా.

పంతులు — ఏంరా రాముడూ ?

రాముడు — నేను తియ్యలేదు—ఇదిగో నోటు నేను తియ్యలేదూ —

పంతులు — తియ్యలేదూ, వెధవా తీయందే ఎట్లా వచ్చింది నీకగ్గరకు ? (ఒక దెబ్బ కొడతాడు)

కాంతమ్మ — వాడ్ని కొడతారెందుకూ ? మీరిట్లా ఉండండి. ఏమిట్రా రామూ నోటు నీవు తీశావా ?

రాముడు — నేను తీయలేను అత్తయ్యా ...మామయ్య గదిలోనే కింద పడేసుంది అనోటు. ఎవరన్నా తీస్తే ఎత్తికెడతారని నేను తీసు కొన్నాను.

కాంతమ్మ — ఎంత బుద్ధిమంతుడివిరా మా తండ్రి.

పంతులు — ఛా. గాడిదా అబద్ధాలు కూడాను. తన్నే వాళ్ళులేక (ఇంకో దెబ్బ)

కాంతమ్మ — ఊరుకోండి. చెయ్యిచేసుకోటం ఎందుకూ ?

విజయ — అక్కయ్యా రా, దబ్బున రావాలె. చిన్నన్నయ్యా, పెద్దన్నయ్యా అరెరె, చప్పున రావాలె, అదుగో బావ పెండ్లి అయింది... బావకు పెండ్లి అయింది... నేజెప్పలా ... బావకు పెండ్లి అయింది.

("పిల్లలంతా చేరి కిలాకిలా నవ్వుతారు")

జయపాడుతుంది.

అయిందమ్మా అయిందీ
బావకు పెండ్లీ అయిందీ
మేళంతాళం లేకుండా,

దమ్మిడీకర్చూ లేకుండా
పెద్ద పెళ్లి అయింది,
నాన్నకో్కోపం వచ్చిందీ
నాలుగు తన్నులూ తన్నాడూ,
అయిందమ్మా అయింది
బావకు పెండ్లి అయిందీ.

"అంటూ ఎగురుతూ

(తెర పడుతుంది.)

సంపూర్ణము